అచల గురుమాతాజీ సమేత అచల గురూజీ
వారి అఖండ పరిపూర్ణ ఆశీస్సులతో



సత్య దీపిక ఉదయం

తెలుగు దినపత్రిక



ప్రచురణ : అమలాపురం | సంపుటి : 01 | సంచిక : 136 | మంగళవారం 24-11-2026 | ఎడిటర్: ఎస్.ఎస్ రావు | పేజీలు : 04 | వెల : 3-00



ఆసియాలోనే రెండో అత్యంత ప్రభావవంతమైన నేతగా ప్రధాని మోదీ

-తొలి స్థానంలో కొనసాగుతున్న చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్
-చైనాతో పవర్ గ్యాప్‌ను అత్యంత కనిష్ఠ స్థాయికి తగ్గించిన భారత్
-రక్షణ నెట్‌వర్క్ విభాగంలో భారత్‌కు తొమ్మిదో ర్యాంకు
-సంస్కృతి, దౌత్య సంబంధాల విభాగాల్లో పెరిగిన భారత ప్రాబల్యం

2లో

కూటమి రాక్షస పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

-అధికార బలంతో ఎన్నికల్లో అడుగడుగునా అక్రమాలు
-పోలీసుల అండతో వైయస్సార్‌సీపీ శ్రేణులపై దాడులు, బెదిరింపులు
స్క్రూటినీ పేరుతో వైయస్సార్సీపీ మద్దతిచ్చిన అభ్యర్థులపై వివక్ష
-సుప్రీంకోర్టు ఆదేశాలు బేఖాతరు

●వెయ్యికి పైగా ఫిర్యాదులిచ్చినా స్పందించని ఎస్ఈసీ
●2029లో జగనన్న సీఎం కాగానే చట్టబద్ధంగా రిటర్న్ గిఫ్ట్ తప్పదు
●వైయస్సార్‌సీపీ నేతల హెచ్చరిక



అమరావతి, **సత్యదీపిక ఉదయం** రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలను కూటమి ప్రభుత్వం పోలీసు, రెవెన్యూ యంత్రాంగాల సహకారంతో పూర్తిగా అపహాస్యం చేస్తోందని వైఎస్సార్‌సీపీ నాయకులు తీవ్రంగా మండిపడ్డారు. సోమవారం విజయవాడలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ)ను కలిసి, మూడో విడత నామినేషన్లు, స్క్రూటినీ, విత్‌డ్రాయల్స్‌లో జరుగుతున్న అక్రమాలపై ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో

మిగతా 2లో

తెలంగాణ యువతకు జర్మనీలో ఉద్యోగావకాశాలు..
నైపుణ్య భాగస్వామ్యానికి ముందడుగు



2లో

● పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రాక్టికల్ నైపుణ్య శిక్షణ
● రాష్ట్రంలో 300 ఐటీఐలు.. ఇప్పటికే 65 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాలు
● మరో 54 అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

ఆడబిడ్డకే న్యాయం చేయలేనివారు.. రాష్ట్ర మహిళలకు ఏం న్యాయం చేస్తారు?

2లో

పేద కుటుంబాలకు అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా.. ప్రీమియం లేకుండానే రూ.5 లక్షల భద్రత
మహిళల ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట: వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



రష్యాకు భారీ దెబ్బ..

-అత్యాధునిక నౌక 'మెర్క్యురీ'ని జలసమాధి చేసిన ఉక్రెయిన్



2లో

- నౌకతో పాటు రష్యా కేప-27 హెలికాప్టర్ కూడా ధ్వంసం
-వీడియో పంచుకున్న జెలెన్‌స్కీ
- బియా తీరంలో రష్యా నౌకాదళంపై ఉక్రెయిన్ డ్రోన్ల విరుచుకుపాటు
- ఏడు నేవల్ డ్రోన్లతో అత్యాధునిక యుద్ధనౌకపై మెరుపుదాడి
- 2023లో రష్యా నౌకాదళంలో చేరిన 'మెర్క్యురీ' నౌక ధ్వంసం
- నౌకతో పాటు కేప-27 పోరాట హెలికాప్టర్ సైతం బుగ్గిపాలు
- రష్యా ఆయుధ రవాణా నౌక 'ఎంవీ అంగారా'పైనా ఉక్రెయిన్ దాడి
- దాడికి సంబంధించిన వీడియోను ఎక్స్‌లో పంచుకున్న జెలెన్‌స్కీ
- ఆపరేషన్‌లో పాల్గొన్న సైనికులకు ఉక్రెయిన్ అధ్యక్షుడి అభినందనలు
- 142 జిల్లాల్లో ఉక్రెయిన్ స్థావరాలపై రష్యా ప్రతిదాడులు
- డ్రోన్ తయారీ కేంద్రాలు, ఆయుధ డిపోలు, ఇంధన మౌలిక వసతులే లక్ష్యంగా రష్యా దాడులు

అంతర్జాతీయం, హెరాల్డ్ పబ్లిక్ యూనివర్స్ లిబియా తీరంలో రష్యా నౌకాదళానికి ఉక్రెయిన్ భారీ షాక్ ఇచ్చింది. రష్యాకు చెందిన అత్యాధునిక యుద్ధనౌక (కార్వెట్) 'మెర్క్యురీ'ని ఉక్రెయిన్ బలగాలు విజయవంతంగా ముంచేశాయి. ఈ దాడి కోసం స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన

కృష్ణా డెల్టాకు నీళ్లివ్వలేమన్న తెలంగాణ

•నాగార్జునసాగర్ నీటి కేటాయింపులపై ఏపీ, తెలంగాణ మధ్య తీవ్ర భిన్నాభిప్రాయాలు
• కృష్ణా డెల్టాకు నీటి విడుదలపై పట్టుబట్టిన ఆంధ్రప్రదేశ్
•చుక్క నీరు కూడా ఇచ్చే పరిస్థితి లేదన్న తెలంగాణ అధికారులు
• ఏపీకి 19 టీఎంసీలు.. తెలంగాణకు ఫిబ్రవరి చివరి వరకు 21 టీఎంసీలు అవసరం



2లో

నేపాల్ ప్రధానికి శ్రీకాళహస్తి కలంకారీ సంపూర్ణ రామాయణం పెయింటింగ్ బహూకరించిన మోదీ

భారత్--నేపాల్ శతాబ్దాల ఆధ్యాత్మిక బంధానికి ప్రతీకగా ప్రత్యేక కానుకలు



- భారత్‌లో నేపాల్ ప్రధాని బాలేంద్ర షా అధికారిక పర్యటన
- నేపాల్ పీఎంకు కాశీ పవిత్ర గంగాజలం బహూకరణ
- ఇరు దేశాల ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుబంధానికి ప్రతీకగా కానుకలు
- బాలేంద్ర షాకు ఘన స్వాగతం పలికిన ప్రధాని నరేంద్ర మోదీ
- కాశీ గంగాజలంతో పాటు బనారసి బ్రోకేడ్ శాలువా అందజేత
- శ్రీకాళహస్తి కలంకారీ కళలో సంపూర్ణ రామాయణం చిత్రీకరణ
- అయోధ్య--జనక్‌పూర్ పవిత్ర అనుబంధాన్ని చాటిన రామాయణ పెయింటింగ్
- భారతీయ చేనేత, హస్తకళా వైభవానికి అద్దం పట్టిన బహుమతులు ఇరు దేశాల సాంస్కృతిక వారసత్వం, స్నేహబంధానికి కానుకలు ప్రతీక

న్యూఢిల్లీ, **సత్యదీపిక ఉదయం**
భారత్, నేపాల్ దేశాల మధ్య శతాబ్దాలుగా కొనసాగుతున్న ఆధ్యాత్మిక, సాంస్కృతిక, నాగరికతా సంబంధాలను ప్రతిబింబించేలా భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేపాల్ ప్రధానికి అరుదైన బహుమతులను అందజేశారు. భారత్‌లో అధికారిక పర్యటనలో ఉన్న నేపాల్ ప్రధాని బాలేంద్ర షాకు ప్రధాని

మిగతా 2లో

రాబోయే రోజుల్లో డేటా ఆధారిత నిర్ణయాలే కీలకం



- ప్రభుత్వ పాలనలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను విస్తృతంగా వినియోగించాలి
- వైద్యం, వ్యవసాయం సహా కీలక రంగాల్లో ఏఐ సాంకేతికతకు ప్రాధాన్యం
- డేటా విశ్లేషణ ఆధారంగానే భవిష్యత్ పాలనా నిర్ణయాలు
- ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత వేగంగా, సులభంగా చేరవేయాలి
- రెవెన్యూ, లీగల్ ఏఐ స్టాక్‌తో మెరుగైన ఫలితాలు సాధించాలి
- ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలో ఏమాత్రం జాప్యం ఉండకూడదు
- ప్రతి శాఖ తన పనితీరును నిరంతరం సమీక్షించుకోవాలి
- ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు
- ప్రజల్లో ప్రభుత్వ సేవలపై సానుకూల అభిప్రాయం పెంపొందించాలి
- ఆర్టీజీఎస్ సమీక్షలో అధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం

మిగతా 2లో

•వైద్యం, వ్యవసాయ రంగాల్లో ఏఐ వినియోగం
•ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం ఉండకూడదు
•డేటా ఆధారిత నిర్ణయాలతోనే పాలనలో మెరుగైన ఫలితాలు
•ఉద్యోగుల పనితీరు పెంపునకు ప్రత్యేక శిక్షణ-సీఎం చంద్రబాబు

అమరావతి, **సత్యదీపిక ఉదయం** వైద్యారోగ్యం నుంచి వ్యవసాయం వరకు అన్ని కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకుని పాలనలో మెరుగైన ఫలితాలు సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అమరావతిలో రియల్ టైమ్ గవర్నెన్స్ (ఆర్టీజీఎస్)పై వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ స్టాక్ సాయంతో ప్రభుత్వ సేవలను మరింత సులభతరం చేయడంతో పాటు, ఆయా శాఖల

మిగతా 2లో

కూటమి రాక్షస పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ

మాట్లాడిన ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, కల్పలతా రెడ్డి, పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మలసాని మనోహర్ రెడ్డి, ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్ రెడ్డి కూటమి ప్రభుత్వ దౌర్జన్యాలపై నిప్పులు చెరిగారు. రాష్ట్రంలో అధికారులు, పోలీసులు పూర్తిగా ఏకపక్షంగా వ్యవహరిస్తూ వైయస్సార్సీపీ అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడుగడుగునా అడ్డుకుంటున్నారు. పల్నాడు, కడప, తిరుపతి, చిత్తూరు, శ్రీకాకుళం, అనంతపురం జిల్లాల్లో వైఎస్సార్సీపీ అభ్యర్థులపై టీడీపీ గూండాలు, పోలీసులు కలిసి దాడులు చేస్తూ నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోర్జరీ సంతకాలతో నామినేషన్లు ఉపసంహరింపజేయడం, డిక్లరేషన్ ఫామ్‌లో తాలిబొట్టు వివరాలు అడుగుతూ తిరస్కరించడం వంటి నీచమైన చర్యలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలను సైతం లెక్కచేయకుండా, ఏకగ్రీవాల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. హైకోర్టు ఆదేశాలున్నా పట్టించుకోకుండా, మహిళలపై దాడులు చేస్తూ, వాహనాలు తగలబెడుతూ కూటమి నేతలు రాక్షస పాలన సాగిస్తున్నారు. మూడేళ్ల పాలనలో ఏ ఒక్క హామీ అమలు చేయకపోవడంతో ప్రజల తిరస్కరణకు భయపడే చంద్రబాబు ఇలాంటి విధ్వంసం సృష్టిస్తున్నారు. మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యానికి, చట్టాలకు, న్యాయస్థానాల తీర్పులకు కూటమి ప్రభుత్వం తిలోదకాలిచ్చింది. అధికార దుర్వినియోగం జరుగుతోందని గుర్తించే సుప్రీంకోర్టు సీసీటీవీల పర్యవేక్షణలో, పోలీసు బందోబస్తుతో ఎన్నికలు జరపాలని ఆదేశించినా ప్రభుత్వం పెడచెవిన పెట్టింది.

తెలుగుదేశం కూటమి నాయకులు ఏకగ్రీవాల పేరుతో కోట్లాది రూపాయలు వసూలు చేసి రెవెన్యూ, పోలీసు యంత్రాంగానికి ఇచ్చి ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మరీ నీచంగా, డిక్లరేషన్ ఫామ్‌లో తాలిబొట్టు బరువు, ధర రాయలేదంటూ అభ్యర్థి నామినేషన్‌ను రిజెక్ట్ చేయడం సిగ్గుచేటు. చిత్తూరులో అధికారులే ఆమోదించిన ఫామ్‌ను స్క్రూటినీలో 'అవును' నుంచి 'కాదు'గా మార్చి అన్యాయం చేశారు. మా అభ్యర్థులకు న్యాయం జరిగి, స్వేచ్ఛగా ప్రచారం చేసుకునే వరకు ఎస్ఈసీ వద్దకు వస్తూనే ఉంటాము. నామినేషన్ వేయడం, స్క్రూటినీ దాటడం, విత్‌డ్రాయల్, పోలింగ్.. ఇలా ప్రతి దశ ప్రతిపక్ష అభ్యర్థులకు ఒక గండంగా మారింది. పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్ చేయిస్తూ, హింసాత్మక వాతావరణం సృష్టించి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో గెలిచామని నిస్సిగ్గుగా చెప్పుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేస్తోంది; ప్రజాభిష్టానికి వ్యతిరేకంగా జరుగుతున్న ఈ ఎన్నికలపై ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం మా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటివరకు వెయ్యికి పైగా ఫిర్యాదులు చేసినా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని, 2029లో వైఎస్ జగన్ మళ్లీ ముఖ్యమంత్రి కాగానే అక్రమాలకు పాల్పడిన ప్రతి ఒక్కరికీ చట్టబద్ధంగా రిటర్న్ గిఫ్ట్ ఇస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు వరుదు కళ్యాణి, కల్పలతా రెడ్డి, మలసాని మనోహర్ రెడ్డి, నలమారు చంద్రశేఖర్ రెడ్డిలతోపాటు పార్టీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు, పార్టీ గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు నారాయణమూర్తి, పార్టీ బూత్ కమిటీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రష్యాకు భారీ దెబ్బ..

-అత్యాధునిక నౌక 'మెర్క్యురీ'ని జలసమాధి చేసిన ఉక్రెయిన్

ఏడు నేవల్ డ్రోన్లను ఉపయోగించినట్లు ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీ సోమవారం అధికారికంగా ప్రకటించారు. దీంతో పాటు శత్రువు ఆయుధ రవాణాకు ఉపయోగిస్తున్న 'ఎంవీ అంగారా' అనే రష్యన్ సరుకు రవాణా (కార్గో) నౌకను కూడా తాము విజయవంతంగా దెబ్బతీశామని ఆయన వెల్లడించారు.

రష్యా దురాక్రమణకు దీటుగా ఉక్రెయిన్ చేపట్టిన అత్యుత్తమ ఆపరేషన్ ఇదని జెలెన్‌స్కీ 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. ఈ దాడిని తిప్పికొట్టేందుకు రష్యా బలగాలు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. ఉక్రెయిన్ డ్రోన్ల దాడి ధాటికి రష్యా యుద్ధనౌక మునిగిపోయిందని తెలిపారు. ఈ 'మెర్క్యురీ' నౌక రష్యా నౌకాదళంలో అత్యంత సరికొత్తది అని, ఉక్రెయిన్‌పై పూర్తిస్థాయి యుద్ధం మొదలైన తర్వాతే 2023లో దీన్ని రష్యా సైన్యంలోకి చేర్చుకున్నారని ఆయన వివరించారు. ఈ నౌక మునిగిపోవడంతో పాటు దానిపై ఉన్న 'కేఏ-27' పోరాట హెలికాప్టర్ కూడా పూర్తిగా ధ్వంసమైందని తెలిపారు. ఈ క్లిష్టమైన ఆపరేషన్‌లో పాలుపంచుకున్న ఉక్రెయిన్ సెక్యూరిటీ సర్వీస్, రక్షణ బలగాల సైనికులను జెలెన్‌స్కీ అభినందించారు. నిర్దేశిత జలాల్లో తమ సైనిక చర్యలు కొనసాగుతాయని, సొంత ఆయుధాలను మరింతగా అభివృద్ధి చేసుకుంటూ రష్యా దాడిని తిప్పికొడతామని ఆయన స్పష్టం చేశారు.

మరోవైపు, ఉక్రెయిన్ భూభాగంపై తాము పెద్ద ఎత్తున ప్రతిదాడులు చేపట్టినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. గత 24 గంటల్లో ఉక్రెయిన్ సైన్యానికి చెందిన డ్రోన్ తయారీ కేంద్రాలు, నిల్వ ప్రాంతాలు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ రాడార్ స్టేషన్లు, సైనిక స్థావరాలపై క్షిపణులు, రాకెట్లు, డ్రోన్లతో విరుచుకుపడినట్లు తెలిపింది. రష్యన్ వార్తా సంస్థ టాస్ ప్రకారం.. మొత్తం 142 జిల్లాల్లోని ఉక్రెయిన్ ఇంధన, రవాణా మౌలిక సదుపాయాలు, ఆయుధ డిపోలు, సైనిక విమానాశ్రయాలు, విదేశీ సైనికులు తలదాచుకున్న ప్రాంతాలను రష్యా బలగాలు లక్ష్యంగా చేసుకుని దాడులు నిర్వహించాయి.

నేపాల్ ప్రధానికి శ్రీకాళహస్తి కలంకారీ సంపూర్ణ రామాయణం పెయింటింగ్ బహూకరించిన మోదీ

మోదీ సోమవారం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనకు కాశీ పవిత్ర గంగాజలం, బనారసి బ్రోకేడ్ శాలువా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీకాళహస్తి కలంకారీ సంపూర్ణ రామాయణం పెయింటింగ్‌ను కానుకలుగా బహూకరించారు.కాశీలోని పవిత్ర గంగా నది నుంచి సేకరించిన జలాన్ని కళాత్మకంగా రూపొందించిన ఇత్తడి కలశంలో ఉంచి నేపాల్ ప్రధానికి అందించారు. కాశీ విశ్వనాథుని సన్నిధి నుంచి తెచ్చిన ఈ గంగాజలం పవిత్రతకు, భక్తికి, దైవిక ఆశీస్సులకు నిదర్శనంగా నిలుస్తుంది. కాశీ విశ్వనాథునికి, ఖాట్మండులోని పశుపతినాథునికి మధ్య గల అనాది ఆధ్యాత్మిక బంధాన్ని ఈ కానుక గుర్తుచేస్తుంది. ఇరు దేశాల ప్రజల మధ్య శాంతి, శ్రేయస్సు, ఆధ్యాత్మిక ఐక్యతను పెంపొందించడానికి ఇది సంకేతమని పేర్కొన్నారు.వీటితో పాటు వారణాసి చేనేత కళాకారులు అత్యంత నైపుణ్యంతో నేసిన బనారసి బ్రోకేడ్ సిల్క్ శాలువాను ప్రధాని మోదీ బహూ కరించారు. ఈ శాలువాను గుజరాత్‌కు చెందిన సంప్రదాయ సదేలీ కళాకృతితో కూడిన చెక్క పెట్టెలో ఉంచి అందజేశారు. వారణాసి, గుజరాత్ రాష్ట్రాల హస్తకళా వైభవాన్ని, తరతరాల నైపుణ్యాన్ని ఈ బహుమతులు చాటిచెబుతున్నాయి.అలాగే, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రసిద్ధ శ్రీకాళహస్తి శైలిలో రూపొందించిన 'సంపూర్ణ రామాయణం' కలంకారీ పెయింటింగ్‌ను కూడా నేపాల్ ప్రధానికి ప్రధాని మోదీ అందజేశారు. వెదురు కలం, సహజసిద్ధమైన రంగులను ఉపయోగించి పత్తి వస్త్రంపై శ్రీరాముడి జననం, వనవాసం, రావణ సంహారం, అయోధ్యకు తిరుగు ప్రయాణం వంటి ప్రధాన ఘట్టాలను అద్భుతంగా చిత్రించారు. శ్రీరాముడి జన్మస్థలమైన అయోధ్యకు, సీతాదేవి జన్మస్థలమైన జనక్‌పూర్‌కు మధ్య గల పవిత్ర సంబంధాన్ని ఈ పెయింటింగ్ ప్రతిబింబిస్తుంది. ఇరు దేశాల ఉమ్మడి వారసత్వాన్ని, శాశ్వత మైత్రిని ఈ ప్రత్యేక కానుకలు మరింత బలోపేతం చేస్తాయని విశ్లేషకులు భావిస్తున్నారు.

కృష్ణా డెల్టాకు నీళ్లివ్వలేమన్న తెలంగాణ



హైదరాబాద్,

హైదరాబాద్‌లోని జలసౌధ వేదికగా సోమవారం జరిగిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) త్రిసభ్య కమిటీ సమావేశం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండానే ముగిసింది. నాగార్జునసాగర్ నుంచి నీటి కేటాయింపులకు సంబంధించి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరకపోవడంతో చర్చలు కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో నీటి పంపకాల అంశాన్ని పూర్తిస్థాయి బోర్డు సమావేశంలో చర్చించి నిర్ణయించాలని అధికారులు నిర్ణయించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తమ అవసరాల నిమిత్తం 19 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కోరగా, తెలంగాణ ప్రభుత్వం వచ్చే ఏడాది ఫిబ్రవరి నెలాఖరు వరకు తమకు 21 టీఎంసీలు అవసరమని ప్రతిపాదించింది. ఇరు రాష్ట్రాలు తమ అవసరాల మేరకు నీటి విడుదలకు పట్టుబట్టడంతో బోర్డు ఎలాంటి నిర్ణయాన్ని ఖరారు చేయలేకపోయింది. ఇదే సమయంలో తెలంగాణ అధికారులు పల్నాడు వాటర్ గ్రిడ్ అంశాన్ని లేవనెత్తగా, ఆ పనులను గ్రామీణ నీటి సరఫరా శాఖ పర్యవేక్షిస్తోందని, తమ వద్ద ఆ వివరాలు లేవని ఏపీ జలవనరుల శాఖ అధికారులు స్పష్టం చేశారు.సమావేశం అనంతరం తెలంగాణ ఇంజినీర్-ఇన్-చీఫ్ రమేశ్‌బాబు మీడియాతో మాట్లాడుతూ

ప్రస్తుతం నాగార్జునసాగర్‌లో కేవలం 45 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని తెలిపారు. వచ్చే ఏడాది జూలై వరకు ఈ నీటిని ఎంతో పొదుపుగా వాడుకోవాల్సిన పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఇందులో హైదరాబాద్ నగర తాగునీటి అవసరాల కోసమే జూలై వరకు కనీసం 15 టీఎంసీలు తప్పనిసరిగా అవసరమవుతాయని, మరో 5 టీఎంసీల వరకు ఆవిరయ్యే అవకాశం ఉందని వివరించారు.

ఈ క్రమంలో సాగర్ నీటిని కేవలం తాగునీటి అవసరాలు, కుడి, ఎడమ కాల్వల పరిధిలోని అవసరాలకే వినియోగించాలని తాము స్పష్టం చేశామన్నారు. కృష్ణా డెల్టాకు నాగార్జునసాగర్ నుంచి చుక్క నీరు కూడా ఇచ్చే పరిస్థితి లేదని తేల్చిచెప్పినట్లు వెల్లడించారు. హైదరాబాద్ తాగునీటి కోటా పోను మిగిలిన 25 టీఎంసీల వినియోగంపై మాత్రమే చర్చించాలని బోర్డుకు సూచించామన్నారు. ఏపీకి ఇప్పటికే పులిచింతలలో 42 టీఎంసీల నీరు ఉందని, పట్టిసీమ ద్వారా కూడా డెల్టాకు నీరు చేరుతోందని గుర్తుచేశారు.

మరోవైపు ఏపీ ఇంజినీర్-ఇన్-చీఫ్ నరసింహమూర్తి మాట్లాడుతూ

కృష్ణా డెల్టా అవసరాల కోసం నీటిని విడుదల చేయాల్సిందేనని తాము బోర్డు వద్ద గట్టిగా పట్టుబట్టామని తెలిపారు. డెల్టా తాగు, సాగునీటి అవసరాలపై 10 రోజుల క్రితమే కేఆర్ఎంబీకి అధికారికంగా లేఖలు కూడా రాసినట్లు పేర్కొన్నారు. ఇక పల్నాడు వాటర్ గ్రిడ్ అంశంపై ఈ భేటీలో ఎలాంటి చర్చ జరగలేదని ఆయన స్పష్టం చేశారు. ఇరు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదరకపోవడంతో, త్వరలోనే నిర్వహించనున్న కేఆర్ఎంబీ పూర్తిస్థాయి బోర్డు సమావేశంలోనే కృష్ణా జలాల తాజా కేటాయింపులపై తుది నిర్ణయం తీసుకోనున్నారు.

రాబోయే రోజుల్లో డేటా ఆధారిత నిర్ణయాలే కీలకం

పనితీరును, ప్రభుత్వ ఆదాయాలను మెరుగుపర్చాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.పాలనా విభాగాల్లో రెవెన్యూ, లీగల్ ఏఐ స్టాక్ ద్వారా వివిధ అంశాలను విశ్లేషించి, అత్యుత్తమ ఫలితాలు రాబట్టేలా చర్యలు తీసుకుంటున్నామని సీఎం వివరించారు. రాబోయే రోజుల్లో డేటా ఆధారిత నిర్ణయాలు (డేటా డ్రివెన్ డెసిషన్ మేకింగ్) అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంటాయని స్పష్టం చేశారు. ప్రభుత్వ సమర్థ పనితీరుకు ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే నిదర్శనమని గుర్తుచేశారు. ప్రభుత్వ శాఖలు ప్రజలకు అందించే వివిధ పౌర సేవలను మరింత సమర్థవంతంగా, వేగంగా చేరవేయడానికి తగిన కార్యాచరణ రూపొందించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఉద్యోగుల్లో నైపుణ్యాలను పెంపొందించేందుకు కెపాసిటీ బిల్డింగ్ కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల్లో సంతృప్తికరమైన సానుకూల అభిప్రాయం ఏర్పడినప్పుడే సుపరిపాలన సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసల్ సిస్టమ్ ద్వారా ప్రజల నుంచి అందే అర్జీలు, ఫిర్యాదులను ఏమాత్రం జాప్యం లేకుండా వేగంగా పరిష్కరించాలని సీఎం అధికారులకు తేల్చిచెప్పారు. ప్రజా సమస్యల పరిష్కార ప్రక్రియలో పర్యవేక్షణ లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దుకోవాలని, ప్రతి శాఖ కూడా తన పనితీరును నిరంతరం సమీక్షించుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో సాంఘిక సంక్షేమ, బీసీ సంక్షేమ, మైనారిటీ సంక్షేమ, ఆర్థిక, పురపాలక, ఇంధన శాఖల ఉన్నతాధికారులు, ఆర్టీజీఎస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆడబిడ్డకే న్యాయం చేయలేనివారు.. రాష్ట్ర మహిళలకు ఏం న్యాయం చేస్తారు?

వరంగల్, నవంబర్ 22: కల్వకుంట్ల కుటుంబంలోని మహిళకే న్యాయం చేయలేని వారు రాష్ట్రంలోని ఆడబిడ్డలకు ఏం న్యాయం చేస్తారని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య బీఆర్ఎస్ నేతలను ప్రశ్నించారు. మహిళల ఆత్మగౌరవం, ఆర్థిక స్వావలంబనకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి కంటే అవినీతికే ప్రాధాన్యత ఇచ్చారని విమర్శించారు.

వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండలం ఆశాలపల్లి గ్రామంలోని కూచన్ గార్డెన్స్‌లో స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డితో కలిసి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఎంపీ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు బీమా పత్రాలు అందజేసి, దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను పరిశీలించారు.

అనంతరం జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు తమ పదేళ్ల పాలనలో చేసిన అభివృద్ధి పనులపై ప్రజలకు సమాధానం చెప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, మామునూరు విమానాశ్రయం, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వంటి అంశాల్లో గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఎందుకు నెరవేర్చలేదో చెప్పాలని డిమాండ్ చేశారు.

తెలంగాణ యువతకు జర్మనీలో ఉద్యోగావకాశాలు.

న్యూఢిల్లీ, నవంబర్ 23 :తెలంగాణ యువతకు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగావకాశాలు కల్పించడంతో పాటు జర్మనీలో నైపుణ్యం కలిగిన ఉద్యోగుల కొరతను అధిగమించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. జర్మనీలోని లోయర్ సాక్సనీ రాష్ట్రంతో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన, అంతర్జాతీయ కార్మిక వలసలపై భాగస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు సిద్ధమైంది. ఈ మేరకు రాష్ట్ర శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సోమవారం న్యూఢిల్లీలోని జర్మనీ రాయబార కార్యాలయంలో జరిగిన టాలెంట్ మొబిలిటీ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సమావేశంలో లోయర్ సాక్సనీ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒలాఫ్ లీస్, భారతదేశంలోని జర్మనీ రాయబారి డాక్టర్ జాస్పర్ వీక్, డాక్టర్ బాల రమణితో పాటు ఇరు దేశాలకు చెందిన పలువురు ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆసియాలోనే రెండో అత్యంత ప్రభావవంతమైన నేతగా ప్రధాని మోదీ

అంతర్జాతీయం,ఆసియా ఖండంలో భారత్ తన ప్రాబల్యాన్ని మరింత విస్తరిస్తూ మూడో అత్యంత శక్తిమంతమైన దేశంగా తన స్థానాన్ని మరింత పటిష్ఠం చేసుకుంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభావవంతమైన నాయకత్వం, బలమైన ఆర్థిక అంచనాలు, వ్యూహాత్మక దౌత్య సంబంధాల అండతో భారత్ ఈ ఘనత సాధించిందని ప్రముఖ అంతర్జాతీయ థింక్ ట్యాంక్ 'లోవీ ఇన్‌స్టిట్యూట్' తాజా 'ఆసియా పవర్ ఇండెక్స్' నివేదికలో వెల్లడించింది. చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తర్వాత ఆసియాలోనే రెండో అత్యంత ప్రభావవంతమైన ప్రాంతీయ నాయకుడిగా మోదీ నిలిచారని ఈ నివేదిక స్పష్టం చేసింది.

లోవీ ఇన్‌స్టిట్యూట్ ప్రాజెక్ట్ లీడ్ డాక్టర్ హంటర్ మార్స్టన్ వివరాల ప్రకారం భారత్ తన స్కోరును 40.5 పాయింట్లకు పెంచుకొని ప్రధాన శక్తిగా స్థానాన్ని సుస్థిరం చేసుకుంది. 2018లో ఈ ఇండెక్స్ ప్రారంభమైన నాటి నుంచి పరిశీలిస్తే, చైనాతో ఉన్న అంతరాన్ని భారత్ అత్యంత కనిష్ఠ స్థాయికి తగ్గించగలిగింది. అయినప్పటికీ చైనా శక్తి ఇప్పటికీ భారత్ కంటే 80 శాతం అధికంగానే ఉంది. మొత్తం ఎనిమిది కీలక విభాగాల్లో పరిశీలించగా ఐదింటిలో భారత్ మంచి వృద్ధిని నమోదు చేసింది. ఆగ్నేయాసియా దేశాలతో రక్షణ సంబంధాలు బలపడటం, బ్రహ్మోస్ క్షిపణుల విక్రయాలతో భారత్ రక్షణ నెట్‌వర్క్ విభాగంలో 9వ




స్థానానికి చేరుకుంది. భారత సాంస్కృతిక ప్రభావం సైతం 43.8 పాయింట్లకు పెరిగింది.

అయితే రూపాయి విలువ క్షీణించడం, అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) ఆర్థిక గణాంకాల విధానంలో మార్పులు, విదేశీ పెట్టుబడుల్లో దాదాపు 20 బిలియన్ డాలర్ల తగ్గుదల వంటి సవాళ్లు భారత్‌కు ప్రతికూలంగా మారాయి. గల్ఫ్ సంక్షోభ సమయంలో భారత్ దౌత్యపరంగా కాస్త తక్కువ ప్రొఫైల్ పాటించడంతో మోదీ వ్యూహాత్మక ఆకాంక్షలపై అంచనాలు కాస్త తగ్గినట్లు నివేదిక పేర్కొంది. అయినప్పటికీ ఇతర ఆసియా దేశాలతో పోలిస్తే భారత్‌కు అవకాశాల విస్తృతి చాలా ఎక్కువగా ఉందని తేల్చింది. మరోవైపు పశ్చిమాసియాపై అమెరికా దృష్టి పెట్టడంతో ఆసియాలో చైనా మరింత పట్టు సాధించిందని, సైనికపరంగా అమెరికా-చైనాల మధ్య తేడా మరింత తగ్గిపోయిందని నివేదిక పేర్కొంది.

తాటిపాక సర్పంచ్ అభ్యర్థిగా ప్రజాభిమానం పొందిన గుండాబత్తుల తాతాజీ

రాజోలు నవంబర్ 23 (సత్య దీపిక ఉదయం): తాటిపాక సర్పంచ్ అభ్యర్థిగా ప్రజాభిమానం పొందారు గుండాబత్తుల నారాయణస్వామి(తాతాజీ) మిగతా అభ్యర్థులు కంటే ప్రజాభిమానం ఎక్కువ ఉందని ఆయనకే సర్పంచ్ పదవి వరించవచ్చునని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత కొన్ని దశాబ్దాలుగా ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించారు గుండాబత్తుల తాతాజీ హాస్పిటల్ లో ఉన్నా రోగులకు అత్యవసర సమయాలలో గత కొన్ని సంవత్సరాలలో వేల సంఖ్యలో రక్తదానం చేసి రోగుల ప్రాణాలను కాపాడరు తాతాజీ. ఎవరు ఫోన్ చేసిన ఏ ఊరు నుండి ఫోన్ చేసిన వారికీ దాతలను సమాకూర్చి రక్తం దానం అందేలా చేసి వారి హృదయాలను గెలిచారు తాతాజీ. ఈ నెల 26 వ తేదీన జరుగబోయే స్థానిక సర్పంచ్ ఎన్నికలలో తాటిపాక ప్రజలు హృదయాలు కూడా గెలుస్తారు అని స్థానికులే పేర్కొంటున్నారు. ఎంతో సేవ తత్వం కలిగిన గుండాబత్తుల తాతాజీ ని సర్పంచ్ గా ఎన్నుకోవటం చాలా ముఖ్యమని డీసీఎం పవన్ కళ్యాణ్



పంచాయతీ రాజ్ శాఖ మంత్రి కావటంతో తాతాజీని పేరు పెట్టి పిలిచే అంత చనువు ఉన్నా తాతాజీని గెలిపిస్తే తాటిపాకకు నిధులు వస్తాయని అభివృద్ధి జరుగుతుందని తాటిపాక ప్రజలు అంటున్నారు. అవసరం అని అడిగిన వారికీ నో చెప్పటం ఆయనకు తెలియదు. ఆయా అనారోగ్య సమస్యలలో ఉన్నావారికీ కష్టకాలంలో నేనున్నాను అని అండగా ఉన్నారు. పిలిస్తే పలికే వ్యక్తిగా ప్రజలు హృదయాలలో స్థానం సంపాదించారు. ఇదే ఆయనకు 26 వ తేదీన జరుగబోయే ఎన్నికలలో ఓట్లువేసి గెలుపు తెస్తుంది అంటున్నారు స్థానిక ప్రజలు. గుండాబత్తుల తాతాజీ ఎన్నికలు గుర్తు కత్తెర ప్రజలు ఓటు వేసి గెలిపించి తాటిపాక అభివృద్ధికి అవకాశం ఇవ్వాలని కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గుండాబత్తుల తాతాజీ తాటిపాక ప్రజలను కోరారు. తాటిపాక సర్పంచ్ అభ్యర్థిగా తాతాజీ అయితేనే బాగుంటుంది అనే అభిప్రాయం ప్రజల్లో కూడా ఉంది ఆయనే ఎక్కువ ప్రజాభిమానం పొందారని గెలుపు ఆయననే వరిస్తుందని తాటిపాక గ్రామ ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

పైడిమెట్ట 10వ వార్డ్ మెంబర్

ప్రచారంలో కొప్పాక జవహర్



తాళ్లపూడి 23 నవంబర్ సత్య దీపిక ఉదయం:- తాళ్లపూడి మండలం ప్రక్కలంక పంచాయతీ లో గల పదో వార్డ్ మెంబర్గా కొప్పాక వీరాస్వామి తనయుడు కొప్పాక జవహర్ విజయానంద కుమార్ పోటీ చేయుచున్నారు ఇందులో భాగంగా నేడు పైడిమెట్ట గ్రామం పదో వార్డులో ఇంటింటికి ప్రచారం

చేస్తూ కుక్కర్ గుర్తుకే ఓటు వేయండి అని ఓటర్లను వినయపూర్వకంగా అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మహిళలు యువకులు పాల్గొని ప్రచారాన్ని హోరెత్తించారు.

రాజోలు సర్పంచ్ అభ్యర్థిగా

ప్రజల మనిషి పామర్తి రమణ రాజోలు



నవంబర్ 23 (సత్య దీపిక ఉదయం): రాజోలు సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల మనిషి పామర్తి రమణ కే ప్రజాభిమానం ఎక్కువ ఉందని ఆయనకే సర్పంచ్ పదవి వరించవచ్చునని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. పామర్తి రమణ గత కొన్ని సంవత్సరాలనుండి హోటల్ నిర్వహిస్తూ వ్యాపార లాభాలు చూసుకుంటూనే పేదలనేకులకు అన్నం పెట్టారు. అడిగిన వారికీ నో చెప్పటం ఆయనకు తెలియదు. ఆయా సమస్యలు ఉన్నావారికీ కష్టకాలంలో నేనున్నాను అని అండగా ఉన్నారు. ప్రస్తుతం రాజోలు గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ పదవిలో కొనసాగుతున్నారు. పిలిస్తే పలికే వ్యక్తిగా ప్రజలు హృదయాలలో స్థానం సంపాదించారు ఇదే ఆయనకు 26 వ తేదీన జరుగబోయే ఎన్నికలలో ఓట్లు తెస్తుంది అంటున్నారు పరిశీలకులు. పామర్తి రమణ ఎన్నికలు గుర్తు ఉంగరం రావటంతో సెంటిమెంట్ గా కూడా పామర్తి రమణ గెలుస్తారు అనే నమ్మకం వ్యక్తం చేస్తున్నారు రాజోలు ప్రజలు. ఇటీవల డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిషత్ మొదటి చైర్మన్ అయిన గొల్లపల్లి అమూల్య రాజోలులో సమావేశం ఏర్పాటు చేసి ఉంగరం గుర్తుకే ఓటు వేయాలని రాజోలు ప్రజలకు పిలుపునిచ్చారు జిల్లా పరిషత్ చైర్మన్ మద్దత్తు కూడా పామర్తి రమణకు ఉండటంతో రాజోలు అభివృద్ధికి పామర్తి రమణను గెలిపించుకోవాలనే అభిప్రాయం ప్రజల్లో ఉంది. చాలా మంది ఆశావాహులు రాజోలు సర్పంచ్ గా నామినేషన్ వేసినప్పటికి వారికంటే పామర్తి రమణ ఎక్కువ ప్రజాభిమానం పొందారని గెలుపు ఆయననే వరిస్తుందని రాజోలు ప్రజలు పేర్కొంటున్నారు.

పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా



అనకాపల్లి, నవంబర్:23
(సత్యదీపిక ఉదయం బ్యూరో)
జిల్లాలోని 8 మండలాల్లో జరగనున్న ఫేజ్-1 గ్రామ పంచాయతీ ఎన్నికలను పూర్తి స్థాయిలో నిష్పక్షపాతంగా, శాంతియుతంగా నిర్వహించేందుకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి డీఎస్పీలు, సీఐలు మరియు ఎస్.హెచ్.ఓలతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన ఫేజ్-1 పంచాయతీ ఎన్నికల ముందస్తు భద్రతా ఏర్పాట్లపై సుదీర్ఘంగా సమీక్షించారు.ఈ సందర్భంగా ఎస్పీ అధికారులకు చేసిన ప్రధాన దిశానిర్దేశాలు:
పటిష్ట బందోబస్తు మరియు బలగాల మోహరింపు:ఏకగ్రీవమైన పంచాయతీలు పోను, మొత్తం 8 మండలాల్లోని 353 పోలింగ్‌లొకేషన్లలో (71 అతి సమస్యాత్మక, 108 సమస్యాత్మక, 174 సాధారణ) పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయాలి.
అతి సమస్యాత్మక ప్రాంతాల్లో 1+4, ఇతర అతి సమస్యాత్మక ప్రాంతాల్లో 1+2, సమస్యాత్మక ప్రాంతాల్లో 1+1, సాధారణ ప్రాంతాల్లో ఒక పోలీసు సిబ్బందితో స్టాటిక్ బందోబస్తు ఏర్పాటు చేయాలి.జిల్లా వ్యాప్తంగా 95 రూట్ మొబైల్ బృందాలు (ఎస్సై/ఏఎస్సై + ఇద్దరు సిబ్బంది) నిరంతరం పర్యవేక్షించాలి.
ప్రతి మండలానికి కనీసం 3 ఫ్లైకింగ్ ఫోర్సులు (ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి నేతృత్వంలో) మరియు ఒక స్పెషల్ ఫ్లైకింగ్ ఫోర్స్ (డీఎస్పీ స్థాయి అధికారి) అందుబాటులో ఉంటాయి. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అదనపు ఎస్పీ మరియు ఎస్పీ ఆధ్వర్యంలో రిజర్వ్ బలగాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు తెలిపారు.వాహనాల్లో పి.ఎ. సిస్టమ్స్, సైరన్లు మరియు లాఠీలు తప్పనిసరి:
ప్రతి రూట్ మొబైల్ మరియు ఫ్లైకింగ్ ఫోర్స్ వాహనంలో 100 శాతం పి.ఎ. సిస్టమ్ (మైక్, లౌడ్ స్పీకర్), సైరన్ మరియు తగినన్ని లాఠీలు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.ఎక్కడైనా వీటి ఏర్పాటులో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. అందుబాటులో ఉన్న చోట్ల బాడీ-ఓర్న్ కెమెరాలను వినియోగించాలని సూచించారు.
పోలింగ్ కేంద్రాల వద్ద భద్రత & కమ్యూనికేషన్:
ప్రహరీ గోడలు (బౌండరీ వాల్స్) లేని పోలింగ్ కేంద్రాల వద్ద ఎంపీడీఓ, ఎంఆర్ఓలతో సమన్వయం చేసుకుని ఎన్నికలకు ముందే తాత్కాలిక ఫెన్సింగ్ లేదా బారికేడింగ్ పూర్తి చేయించాలి.
సిగ్నల్ సమస్యలు ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి, పోలింగ్ రోజున ప్రతి గంట/రెండు గంటలకు సమాచారం అందేలా కమ్యూనికేషన్ వ్యవస్థను పక్కాగా సిద్ధం చేసుకోవాలి.
రౌడీషీటర్లు మరియు సమస్యాత్మక వ్యక్తులపై నిఘా:
రౌడీషీటర్లు, బైండోవర్ అయిన వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలి. ఓటు వేసిన అనంతరం వారు పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో తిరగకుండా కట్టడి చేయాలి.
గుంపుల నియంత్రణ & ఓట్ల లెక్కింపు భద్రత:
పోలింగ్ కేంద్రాలకు 100 నుండి 200 మీటర్ల పరిధిలో ప్రజలు గుంపులుగా చేరకుండా, ఓటు వేసిన వెంటనే వెళ్లిపోయేలా పి.ఎ. సిస్టమ్స్ ద్వారా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి.
పోలింగ్ జరిగిన రోజే ఓట్ల లెక్కింపు కూడా ఉంటుంది కాబట్టి, కౌంటింగ్ సమయంలో కేంద్రాల బయట ఎటువంటి గుంపులు చేరకుండా అధికారులు అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలి.
మద్యం మరియు బెల్ట్ షాపులపై ఉక్కుపాదం:
ఎన్నికలకు 48 గంటల ముందు నుండే మద్యం దుకాణాలను పూర్తిగా మూసివేయించాలి.

పలాస మున్సిపాలిటీలో కొత్త పాలకవర్గం కొలువుదీరింది!

- చైర్‌పర్సన్‌గా వజ్జ గంగాభవాని ప్రమాణ స్వీకారం.. 36 మంది కౌన్సిలర్లతో బాధ్యతల స్వీకరణ
- ఎమ్మెల్యే గౌతు శిరీష సమక్షంలో ఘనంగా ప్రమాణ స్వీకార మహోత్సవం.. హాజరైన కూటమి నాయకులు, కార్యకర్తలు



పలాస, నవంబర్ 23 (సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్):శ్రీకాకుళం జిల్లా పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం కొలువుదీరింది. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ప్రజల మద్దతుతో విజయం సాధించిన చైర్‌పర్సన్, కౌన్సిలర్లు సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. పలాస మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జనగణమన జాతీయ గీతాలాపనతో ప్రమాణ స్వీకార కార్యక్రమం ప్రారంభమైంది. ముందుగా నూతన చైర్‌పర్సన్ వజ్జ గంగాభవానితో ప్రొసీడింగ్ ఆఫీసర్, పలాస మండల విద్యాశాఖ అధికారి సీహెచ్ శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మున్సిపాలిటీలోని 36 వార్డులకు ఎన్నికైన కౌన్సిలర్లతో ఒక్కొక్కరిగా ప్రమాణ స్వీకారం చేయించారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని ఈ సందర్భంగా నూతన ప్రజాప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు.ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన ఘట్టం చైర్‌పర్సన్‌కు అధికారిక బాధ్యతలు అప్పగించడం. ఎమ్మెల్యే గౌతు శిరీష స్వయంగా వజ్జ గంగాభవానిని ఆమెకు కేటాయించిన చైర్‌పర్సన్ కుర్చీలో ఆసీనులను చేశారు. ఈ సందర్భంగా గంగాభవాని భావోద్వేగానికి గురయ్యారు. తనపై నమ్మకం ఉంచి ఈ స్థాయికి తీసుకువచ్చిన ఎమ్మెల్యే గౌతు శిరీషకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సమక్షంలో చైర్‌పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని భావోద్వేగం వ్యక్తం చేశారు.నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారంతో పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీలో మరో కొత్త పాలనా అధ్యాయం ప్రారంభమైంది. రాజకీయాలకు అతీతంగా పట్టణ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే నూతన చైర్‌పర్సన్, కౌన్సిలర్ల ముందున్న ప్రధాన బాధ్యతగా నిలుస్తోంది.

మున్సిపల్ చైర్మన్ నూతన పాలకవర్గానికి మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు అభినందనలు



నరసాపురం నవంబర్ 23 సత్యదీపిక ఉదయం విలేకరి. కూటమి ప్రభుత్వంలో నరసాపురం మున్సిపాలిటీపై ఘనవిజయం సాధించి, నూతనంగా ఎన్నికైన చైర్మన్ కొత్తపల్లి శైలజా జానకిరామ్ కి మరియు పాలకవర్గానికి నరసా పురం మాజీ శాసనసభ్యులు బండారు మాధవ నాయుడు సభాస్థలికి వచ్చి హృదయపూర్వక అభినందనలు తెలిపారు.మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన శ్రీమతి కొత్తపల్లి శైలజ జానకిరామ్ కి, వైస్ చైర్మన్లుగా ఎన్నికైన కాగిత వెంకటేశ్వరరావు కి, శ్రీమతి తిరుమని శశిదేవి కి మరియు ఈ ఎన్నికల్లో విజయం సాధించిన 36 మంది కౌన్సిలర్లకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ సందర్భంగా బండారు మాధవ నాయుడు మాట్లాడుతూ కొత్తపల్లి శైలజా జానకిరాములకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.. ప్రజలు ఎంతో నమ్మకంతో కూటమి అభ్యర్థులకు పట్టం కట్టారని పేర్కొన్నారు. నూతన పాలకవర్గం సమన్వయంతో పనిచేస్తూ, ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ నరసాపురం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన ఆకాంక్షించారు. కూటమి ప్రభుత్వ సహకారంతో పట్టణ రూపురేఖలు మారుతాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

జర్నలిస్టు నుంచి ప్రజాప్రతినిధిగా..

18వ వార్డు కౌన్సిలర్‌గా నాగార్జున

పలాస జర్నలిస్ట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడికి ప్రజా సేవలో మరో బాధ్యత.. ప్రమాణస్వీకారంతో కొత్త ప్రస్థానం



పలాస, నవంబర్ 23 (సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్):జర్నలిజం రంగంలో ప్రజా సమస్యలపై తనదైన గొంతుక వినిపించిన చెరుకుపల్లి నాగా ర్జున (నేతాజీ) ఇప్పుడు ప్రజాప్రతి నిధిగా మరో కొత్త ప్రస్థానాన్ని ప్రారంభించారు. పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీలోని 18వ వార్డు నుంచి కౌన్సిలర్‌గా ఎన్నికైన ఆయన నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించారు.పలాస--కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా వజ్జ గంగాభవాని ప్రమాణస్వీకారం చేయగా, అనంతరం నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లతో అధికారులు ప్రమాణం చేయించారు.ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం 36 వార్డులకు గాను కూటమి అభ్యర్థులు 32 స్థానాల్లో విజయం సాధించడంతో పాటు చైర్మన్ పీఠాన్ని సైతం కైవసం చేసుకున్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున నలుగురు అభ్యర్థులు మాత్రమే విజయం సాధించారు. ఈ నేపథ్యంలో 18వ వార్డు నుంచి గెలుపొందిన చెరుకుపల్లి నాగార్జున ప్రత్యేక గుర్తింపు పొందారు.

కేఆర్ఎంబీకి ఫిర్యాదు చేస్తామంటే అరెస్టులా?

బీఆర్ఎస్ నేతలకు పోలీసుల అడ్డంకులు



హైదరాబాద్ , నాగార్జునసాగర్ వద్ద ఏపీ ప్రభుత్వం చేపడుతున్న పల్నాడు వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు నిర్మాణాలపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) అధికారులకు ఫిర్యాదు చేసేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డుకుంది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, దాసోజు శ్రవణ్‌లను హౌస్ అరెస్ట్ చేయగా.. నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని చిట్యాల వద్ద పోలీసులు అడ్డుకుని స్టేషన్‌కు తరలించారు. హైదరాబాద్ నగర తాగునీటి అవసరాలకు కీలకమైన నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో నీటి నిల్వలను పరిరక్షించాలని, పల్నాడు వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు పేరుతో ఏపీ ప్రభుత్వం చేపడుతున్న సొరంగ నిర్మాణాలపై అభ్యంతరాలను పరిశీలించాలని కోరుతూ బీఆర్ఎస్ ప్రతినిధి బృందం సోమవారం కేఆర్ఎంబీ అధికారులను కలవాలని నిర్ణయించింది. ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, సీనియర్ ప్రజాప్రతినిధులతో కూడిన సుమారు 10 మంది సభ్యుల బృందం ఉదయం 10.30 గంటలకు బోర్డు అధికారులకు వినతిపత్రం అందజేయాల్సి ఉంది. పల్నాడు వాటర్‌గ్రిడ్ ప్రాజెక్టు పేరుతో నాగార్జునసాగర్ నుంచి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న సొరంగ నిర్మాణాలకు సంబంధించిన అనుమతులు, నీటి కేటాయింపులు, అంతర్రాష్ట్ర నదీజలాల ఒప్పందాలు, వాటి ప్రభావంపై సమగ్రంగా పరిశీలించాలని బీఆర్ఎస్ నేతలు కోరనున్నారు.

హైదరాబాద్ భవిష్యత్తు తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సాగర్‌లో తగిన నీటి నిల్వలను కాపాడాలని, ఏపీ నిర్మాణాల వల్ల తెలంగాణ నీటి హక్కులకు, తాగునీటి ప్రయోజనాలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని బోర్డుకు విజ్ఞప్తి చేయాలని భావించారు. ఈ నేపథ్యంలో కేఆర్ఎంబీ సమావేశానికి వెళ్లేందుకు హైదరాబాద్ బయలుదేరిన సబితా ఇంద్రారెడ్డి, దాసోజు శ్రవణ్‌లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. మరోవైపు నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి హైదరాబాద్ వెళ్తుండగా చిట్యాల వద్ద ఆయన వాహనాన్ని అడ్డుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ నేతలు మాత్రం తాము ధర్నాలు, నిరసనలు చేపట్టేందుకు కాకుండా చట్టబద్ధంగా కేఆర్ఎంబీకి వినతిపత్రం ఇచ్చేందుకే వెళ్తున్నామని చెబుతున్నారు. నీటి ప్రాజెక్టులపై తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు బోర్డుకు ఫిర్యాదు చేయడాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్య హక్కులను కాలరాయడమేనని ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నాగార్జునసాగర్ నుంచి పల్నాడు వాటర్ గ్రిడ్ పనులు ఆపాలి..

కృష్ణా బోర్డుకు బీఆర్ఎస్ ఫిర్యాదు



నాగార్జునసాగర్ నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు నిర్మాణ పనులను తక్షణమే నిలిపివేయాలని బీఆర్ఎస్ డిమాండ్ చేసింది. ఈ ప్రాజెక్టు కృష్ణా జలాల వినియోగం, తెలంగాణ నీటి హక్కులకు భంగం కలిగించేలా ఉందని ఆరోపిస్తూ మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నేతృత్వంలోని బీఆర్ఎస్ నాయకుల బృందం సోమవారం హైదరాబాద్‌లోని జలసౌధలో కృష్ణా నది యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) చైర్మన్‌ను కలిసి ఫిర్యాదు చేసింది. నాగార్జునసాగర్ నుంచి పల్నాడు ప్రాంతానికి నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న పనులకు సరైన అనుమతులు, నీటి కేటాయింపులు లేవని బీఆర్ఎస్ నేతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం--2014 నిబంధనలకు విరుద్ధంగా ప్రాజెక్టు పనులు చేపడుతున్నారని ఆరోపించారు. కృష్ణా జలాల వినియోగంపై తెలంగాణకు ఉన్న హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేఆర్ఎంబీపై ఉందని గుర్తుచేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్, నీటి కేటాయింపులు, అనుమతులు, ఇతర సాంకేతిక వివరాలను వెల్లడించాలని కోరారు. అనుమతులు లేకుండా చేపడుతున్న పనుల వల్ల భవిష్యత్తులో తెలంగాణకు కృష్ణా జలాల వినియోగంలో నష్టం జరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు నిర్మాణ పనులను వెంటనే నిలిపివేయాలని, ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను తెలంగాణకు అందించాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. కృష్ణా జలాల వినియోగం, నీటి కేటాయింపులు, ప్రాజెక్టు నిర్మాణాలపై పారదర్శకత ఉండాలని కోరారు. తెలంగాణకు కేటాయించిన నీటి వాటాకు ఎలాంటి భంగం కలగకుండా చర్యలు తీసుకోవాలని కేఆర్ఎంబీ చైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. నాగార్జునసాగర్ పరిధిలో చేపడుతున్న పనులపై బోర్డు తక్షణమే స్పందించి పరిశీలన జరపాలని, నిబంధనలకు విరుద్ధంగా పనులు జరుగుతున్నట్లు తేలితే వాటిని నిలిపివేయాలని కోరారు. తెలంగాణ నీటి ప్రయోజనాలను కాపాడటంలో ప్రభుత్వం, కృష్ణా బోర్డు సమన్వయంతో వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

యలహంక ఇంట్లోకి వెళ్లవద్దని కోర్టు ఉత్తర్వులు



అమరావతి: బెంగళూరు కేంద్రంగా చంద్రబాబు నాయుడు రాజకీయ వికృత క్రీడకు తెరతీశారు. యలహంక ఇంట్లోకి వెళ్లవద్దని కోర్టు స్పష్టంగా ఉత్తర్వులు ఇచ్చినా, వాటిని ధిక్కరించి షర్మిల ముందుకు వెళ్లేలా పక్కా కుతంత్రం నడిపించారు. తనది కాని ఆస్తిలోకి వెళ్లి వివాదం రేకెత్తించడమే లక్ష్యంగా.. సాక్ష్యాత్తు కోర్టు ఉత్తర్వులనే లెక్క చేయక వెళుతున్న షర్మిలకు కర్ణాటకలోని పోలీసులు ఆ ఉత్తుర్వుల గురించి స్పష్టంగా వివరించారు. వాస్తవానికి కర్ణాటకలో ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. యలహంక ఇంటికి వెళ్లకూడదని సూచించింది అక్కడి పోలీసులే.

అయితే ఏపీ నుంచి పోలీసులను తీసుకెళ్లిన షర్మిల.. జగన్ నివాసమైన యలహంక వద్దకు చేరుకునేందుకు సిద్ధపడగా.. కోర్టు ఆదేశాల గురించి మరోమారు వివరించిన కర్ణాటక పోలీసులు.. ఆమె బస చేయనున్న లీలా ప్యాలెస్ హోటల్‌కు పంపించారు. సరిగ్గా ఇక్కడే చంద్రబాబు తన కుటిల నీతిని మరోమారు ప్రదర్శించారు. బాబు ఆలోచనల మేరకు ఎల్లో మీడియా విషం చిమ్ముతూ ఆదివారం ఆ పనిని నిరాటంకంగా కొనసాగించింది. ఉన్నవీ లేనివీ పోగేసి అబద్దాలు, మోసాలు, అభూత కల్పనలతో తోచిన కథలన్నీ అలవోకగా అల్లేసింది. అనేక కథలను పోగేసి తమ నాటకాన్ని రక్తి కట్టించాలని చూసింది. షర్మిల, విజయమ్మ కంటతడి పెట్టారని గగ్గోలు పెట్టింది. పసుపు కామెంటేటర్లు, యాంకర్లు అవే అబద్దాలపై రకరకాల కామెంట్లు చేసి నోటి దురద తీర్చుకున్నారు.

యలహంక వెళ్లకూడదని చెప్పిందెవరు?

కోర్టు తీర్పు ఉన్నా యలహంకకు వెళ్లాలనుకోవడం.. ముమ్మాటికీ కోర్టు తీర్పును ధిక్కరించడమే. కోర్టు తీర్పు స్పష్టంగా ఉంది కాబట్టే మిమ్మల్ని అటువైపు అనుమతించలేకపోతున్నామని చెప్పింది ఎవరు? ప్రాధేయపడి మరీ షర్మిలకు వివరించింది ఎవరు? కర్ణాటక పోలీసులు. అక్కడ ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వమే. కర్ణాటక పోలీసులు ఎవరి కంట్రోల్‌లో ఉన్నారు? ఇందులో ఇతరుల ప్రస్తావన ఎక్కడుంది? షర్మిలైనా.. జగనైనా.. సామాన్య పౌరులైనా కోర్టు తీర్పును గౌరవించవలసిందే కదా.. ప్రజాస్వామ్య వ్యవస్థలో న్యాయస్థానం ఆదేశాలను గౌరవించడం పౌరుల ప్రాథమిక విధి. ఉల్లంఘిస్తే చట్టప్రకారం శిక్షార్హులౌతారు.
ఈ విషయం తెలియదా చంద్రబాబుకు.. ఆయన కనుసన్నల్లో విషం కక్కుతున్న ఎల్లో మీడియాకు? వెనకాముందూ చూసుకోకుండా యలహంక వెళ్లాలనుకోవడం వెనుక చంద్రబాబు కుతంత్రం ఉందని స్పష్టంగా తెలుస్తోంది. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది.. షర్మిల ఆ పార్టీ ఏపీ అధ్యక్షురాలు. అసలు షర్మిల వెంట ఉన్న ఏపీ పోలీసులు ఏం చేస్తున్నారు? చంద్రబాబు డైరెక్షన్‌లో కళ్లు మూసుకుని పనిచేయడమేనా..? చట్టం, కోర్టులు, కోర్టు తీర్పుల గురించి వివరించి.. తప్పు చేయకుండా నివారించాల్సిన బాధ్యత లేదా? అంటే చంద్రబాబే వెనుక ఉండి నడిపించారని ఇట్టే స్పష్టమవుతోంది.

తప్పు మీరు చేసి జగన్‌పై రుద్దుతారా?

కోర్టు తీర్పును ఉల్లంఘించేందుకు ప్రయత్నించడం కూడా నేరమే. అది చేసింది మీరు. కోర్టు తీర్పు ఉల్లంఘించడం ఒక తప్పు.. ఏపీ పోలీసులను తీసుకెళ్లడం ఇంకో తప్పు.. చంద్రబాబు డైరెక్షన్‌లో మూర్ఖంగా ముందుకెళ్లాలనుకోవడం మరో తప్పు. కర్ణాటక పోలీసులు ఎంతో మర్యాదగా వివరించారు.. హైవేలో కారు ఆపి మీరు ఇలా చేయకూడదు.. కోర్టు ఆదేశాలను ఉల్లంఘించకూడదని వివరించారు. అక్కడ జరుగుతున్నది కళ్లకు కట్టినట్టు కనిపిస్తున్నా జగన్‌పై విషం చిమ్మడానికి ఎల్లో మీడియా ప్రయత్నించడం చూస్తే వాళ్ల బరితెగింపు ఏ స్థాయికి చేరుకుందో అర్థమవుతూనే ఉందని విశ్లేషకులంటున్నారు.

పోలీసులతో వాగ్వాదం చేస్తుండడం చానెళ్లలో కనిపిస్తున్నా.. కన్నీరు పెడుతున్నట్లు ఎల్లో మీడియా ప్రసారం చేయడం దిగజారుడుతనం కాదా? షర్మిలే కాదు విజయమ్మ కూడా కన్నీరు పెట్టారంటూ జగన్‌పై ద్వేషం రగిలించేందుకు ఎల్లో మీడియా పడరాని పాట్లు పడింది. విజయమ్మ వస్తే ఎవరు అడ్డుకుంటారు? విజయమ్మపై కోర్టు నిషేధాజ్ఞలేవీ లేవే.. ఎవరి ఆస్తో తనదంటూ బహిరంగంగా తప్పుడు ప్రకటనలు చేసిన షర్మిలపైనే కోర్టు నిషేధాజ్ఞలు విధించింది.

భారీ డిస్కౌంట్ల పేరుతో సైబర్ మోసాలు.. పోలీసుల హెచ్చరిక



హైదరాబాద్, నవంబరు 23 బ్లాక్ ఫ్రైడే, ఆన్‌లైన్ షాపింగ్ ఆఫర్లపై అప్రమత్తంగా ఉండాలని టీజీసీఎస్‌బీ అధికారులు (TGCSB) అలర్ట్ చేశారు. ఆన్‌లైన్ షాపింగ్ మోసాలపై ప్రజలను హెచ్చరించారు. బ్లాక్ ఫ్రైడే సేల్ సందర్భంగా సైబర్ మోసాలు పెరిగిపోతున్నాయని వెల్లడించారు. భారీ డిస్కౌంట్లు, ఆకర్షణీయమైన ఆఫర్ల పేరుతో సైబర్ నేరగాళ్లు అమాయకులకు వల వేస్తున్నారని తెలిపారు. నకిలీ వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా కేటుగాళ్లు మోసాలకు పాల్పడుతున్నారని వెల్లడించారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అనుమానాస్పద లింకులను అసలు క్లిక్ చేయొద్దని టీజీసీఎస్‌బీ అధికారులు సూచించారు. గుర్తింపు లేని వెబ్‌సైట్లలో వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను నమోదు చేయొద్దని హెచ్చరించారు. OTP, UPI PIN, CVV వంటి బ్యాంకింగ్ వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని సూచించారు.

56వ వార్డు కూటమి అభ్యర్థి గుర్తు గాజు గ్లాస్.

ఓటర్లును అభ్యర్థించిన చోడిశెట్టి శ్రీమన్నారాయణ.





కాకినాడ సిటీ న్యూస్ నవంబర్ 23:కాకినాడ జిల్లా కాకినాడ స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భాగంగా 56వ వార్డు కూటమి అభ్యర్థి చోడిశెట్టి శ్రీమన్నారాయణ గుర్తు గాజు గ్లాస్. పై ఓటు వేసి అఖండ విజయం చేకూరుస్తారని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తారని కూటమి నాయకులు తదితరులు ఆశాభావాన్ని వ్యక్తం చేసినరూ. ఈ సందర్భంగా కూటమి నాయకులు బలపరచిన అభ్యర్థి చోడిశెట్టి శ్రీమన్నారాయణ మాట్లాడుతూ కాకినాడ అర్బన్ మున్సిపల్ కార్పొరేషన్ 56వ వార్డు మెంబర్ గా పోటీ చేయడానికి నాకు అవకాశం ఇచ్చిన మా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కు మరియు నన్ను బలపరచి నా వెన్నండి ప్రోత్సహించుతున్న కూటమి నాయకులు కి అందరూ కి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. 56వ వార్డు కూటమి అభ్యరిగా జనసేన తరపున పోటీ చేస్తున్న నాకు అందరూ ఓటు వేసి అఖండ విజయాన్ని చేకూర్చాలని పత్రికాపూర్వకంగా మాట్లాడుతూ తెలిపారు

గజ్జరం గ్రామంలో సర్పంచ్ ఎన్నికల హీట్

- రేసింగ్ లో కాకర్ల అచ్యుత



తాళ్లపూడి 23 నవంబర్ సత్యదీపిక ఉదయం:- తాళ్లపూడి మండలం దగ్గర గ్రామంలో ఎన్నికల హీట్ రోజుకి పెరుగుతుంది గత ఎంపీటీసీ విషయంలో ఓటమిని చూసిన, మరెన్నడు వెనకడుకు వేయకుండా సర్పంచ్ ఎన్నికలలో కాకర్ల వంశీ వారి సతీమణి సర్పంచ్ అభ్యర్థిని కాకర్ల అచ్యుత ముందంజలో ప్రచారంలో ఇంటింటికి తిరుగుతూ మంచం గుర్తుపై ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పెద్దలు కాకర్ల చంద్రశేఖర్, నడిపెల్లి రత్నకుమారి, శ్రీహరి, యువకులు వందలాది మంది మహిళలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కోలాహలం చేస్తూ తన నాయకుడు కాకర్ల వంశీ పట్ల అభిమానాన్ని వ్యక్తపరుస్తున్నారు.

డివిజన్లో ఉన్న సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ప్రాధాన్యత

36వ డివిజన్ టీడీపీ కార్పొరేటర్ అభ్యర్థి అమన్ జైన్



కాకినాడ, నవంబర్ 23: కాకినాడ నగరంలోని అత్యంత రద్దీగా ఉన్న 36వ డివిజన్ లో ఉన్న సమస్యలను తెలుసు కొని వాటికే వెళ్లి పరిష్కారానికి తన వంతు ఎనలేని కృషి చేస్తానని ఆ డివిజన్ టిడిపి కార్పొరేటర్ అభ్యర్థి అమర్ కుమార్ జైన్ వెల్లడించారు. కార్పొరేటర్ అభ్యర్థిగా ఆయన ప్రచారానికి అక్కడి స్థానిక ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తమ డివిజన్లో వీధిలైట్లు పూర్తిస్థాయిలో వెలిగేలాగా, పారిశుధ్యం సక్రమంగా నిర్వహించడంలో తాను ఎనలేని పాత్రను పోషిస్తానని చెప్పారు. సమస్య తెలుసుకొని ఆ సమస్య వద్దకే వెళ్లి తాను పరిష్కరిస్తానని తన వల్ల సాధ్యం కానీ కాని పక్షంలో అధికార యంత్రం, ప్రజాప్రతినిధుల వద్దకు తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు. తాను పోటీ చేస్తున్న 36వ డివిజన్లో ఎక్కువ వ్యాపార సంస్థలు అధికంగా ఉన్నాయని వారికి అవసరాలను సమస్యలు తెలుసుకుంటానని అలాగే ఆ ప్రజలకు అవసరమైన పనులను నిర్వహిస్తానని చెప్పారు. తాను అవినీతి లేని పాలన అందించి ఆ డివిజన్ ప్రజల మన్ననలను గెలుచుకుంటానని జైన్ చెప్పారు. అందువల్ల తనను గెలిపించాలని అమన్ ఓటర్లను కోరారు.

PRINTED , PUBLISHED & " and OWNER By, "S.S.RAO," And PRINTED at JS PRINTRS D.NO.2/720-7/1, -URBAN COLONY,TOWN &MANDAL ATMAKUR,NANDYAL
Andhra Pradesh, pin: 518422, And Published At DOOR NO: 5-642,ABBIREDDY COLONY, KAMANAGURUVU VILLAGE,AMALAPURAM MANDAL, DR.B.R.AMBEDKAR KONASEEMA DISTRICT, ANDHRA PRADESH - 533201.,"Email ID," sdudayam@gmail.com" Editor & Pro S.S.RAOR.N.I. NO : APTEL/26/A4267 MOBILE NUMBER: 9440869757, 9160541579

9వ వార్డు అభ్యర్థిగా వంగ దొరయ్య
నాయుడు ముమ్మర ప్రచారం
గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఇంటింటా ప్రచారం



అల్లవరం, నవంబర్24 (సత్యదీపిక ఉదయం): యెంట్రుకోన గ్రామంలోని 9వ వార్డు అభ్యర్థిగా వంగ దొరయ్య నాయుడు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ, తనకు మద్దతుగా ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ సందర్భంగా వార్డులో నెలకొన్న ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తానని ఆయన తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వార్డు అభివృద్ధి మరియు ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని వంగ దొరయ్య నాయుడు పేర్కొన్నారు. ఆయన ప్రచారానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుండటంతో ప్రచార కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగుతోంది.

ఉంగరం గుర్తుకే ఓట్లు వెయ్యాలి
ప్రచారంలో యాళ్ల బాబురావు



తాళ్లపూడి 23 నవంబర్ సత్యదీపిక ఉదయం:– తాళ్లపూడి మండలం ప్రక్కిలంక పంచాయితీ పైడిమెట్ట గ్రామంలో ఉంగరం గుర్తుకే ఓట్లు వేయాలంటే యాళ్ళ బాబురావు ఇంటింటికి తిరుగుతూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు ఈ కార్యక్రమంలో భాగంగా కొల్లి. దుర్గారావు, కడుగుల రజిని, కొడమంచిలి వేణు, షేక్ ఆలీ, సునీల్, కౌశిక్ స్వప్న, వందల మంది మహిళలు పెద్దలు యువకులు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రచారాన్ని పరుగులు పెట్టించారు.

ప్రచారంలో దూసుకుపోతున్న
సర్పంచ్ ఎన్నికలలో యంగ్ లీడర్ రాజేష్



తాళ్లపూడి 23 నవంబర్ సత్యదీపిక ఉదయం:– తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామంలో పంచాయతీ ఎన్నికల హీట్ రోజు రోజుకు పెరుగుతుంది దీనిలో భాగంగా బిజెపి పార్టీ కూటమి సభ్యుడిగా సర్పంచ్ ఎన్నికల్లో యంగ్ లీడర్ మల్లిపూడి రాజేష్ ప్రచారంలో పరుగులు తీస్తున్నాడు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నామన పరమేశ్వరరావు, సంకు ప్రసాద్ నాయకులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు అభిమానులు పాల్గొన్నారు.

గంగనాపల్లి గ్రామ సర్పంచ్ కూటమీ అభ్యర్థి నాగబాబుకు అఖండ
విజయాన్ని చేకూర్చండి : కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ



కాకినాడ రూరల్, నవంబర్24 (సత్యదీపిక ఉదయం) : కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ స్థానిక ఎమ్మెల్యే పంతం నానాజీ గంగనాపల్లి గ్రామములో ఎన్నికల ప్రచారంలో భాగంగా సర్పంచ్ కూటమీ అభ్యర్థి కుర్రా నాగేశ్వరరావు కి మద్దతుగా విస్తృతంగా ప్రచారం ముమ్మరం. ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలుకి కట్టుబడి ఉందని, సుపరిపాలన అందించాలని కృషి చేస్తున్నామని అదే విధంగా స్థానిక ఎన్నికలు సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి కుర్రా నాగేశ్వరరావు (నాగబాబు)కి మంచం గుర్తుపై ఓటు వేసి అఖండ విజయం చేకూరుస్తారని అత్యధిక మెజార్టీతో గెలిపి స్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పంతం నానాజీ ఆయన పత్రిక పూర్వకంగా మాట్లాడుతూ తెలిపారు.





రామాయణ కథ - శుద్ధపరబ్రహ్మ స్వరూప సాక్షాత్కార సాధనా సోపానములు

(గత సంచిక తరువాయి)

లంకిణీ విజయం : – లంకాపట్టణాన్ని చేరిన ఆంజనేయున్ని చూసి లంకిణి ఇలా చెప్పింది. నేను గొప్పవాడైన రాక్షసరాజగు రావణుని యొక్క ఆజ్ఞను పాలిస్తూ ఈ లంకాపట్టణాన్ని రక్షిస్తున్నాను. నన్ను ఎవరూ ఎదుర్కొనలేరు అని చెప్పి ఆంజనేయున్ని అడ్డగిస్తుంది. వెంటనే ఆంజనేయుడు ఆమెను ఒక చెంపదెబ్బ వేస్తాడు. దానితో లంకిణి తల తిరిగి లోగడ బ్రహ్మదేవుడు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చినవి. "నీవు ఆంజనేయుడి చేత చెంపదెబ్బతిన్న తర్వాత లంకలోని రాక్షసులకు లంకకు వినాశనం సంభవిస్తుంది" అని బ్రహ్మ చెప్పిన మాటలు గుర్తుకు వచ్చినవి. వెంటనే ఆంజనేయునితో ఇలా అంది. "ఇక నాకు శెలవు. నీవు స్వేచ్ఛగా లంకలో ప్రవేశించు. నీ పనులన్నీ చక్కపెట్టుకో. సీతాదేవిని చూడాలని వచ్చేవు. ఆమెను చూడు లంకంతా నీ ఇష్టం వచ్చినట్లు తిరుగు అని చెప్పి లంకిణి ఆంజనేయుని వద్ద శెలవు తీసుకుని వెళ్ళిపోతుంది.

లంకా పట్టణం : లంకా అనే పదాన్ని తిరగేసి చదివితే 'కాలం' అవుతుంది. కాలం అనగా సమయం అని నలువు అని అర్థాలున్నాయి. నలుపురంగు తమోగుణానికి సంకేతం. లంకాధిదేవత అనగా తమోగుణం యొక్క సంపూర్ణస్వరూపం అని అంతరార్థం. ఆంజనేయుడు అనగా భగవదాన్వేషణా బుద్ధి అని చెప్పుకున్నాం. భగవత్సంబంధమైన బుద్ధిని తమోగుణం తనలోనికి మేరకు లంకను ప్రవేశింపకుండా అడ్డగించింది. రాక్షసరాజు దశకంఠుడైన రావణుని ఆజ్ఞ రక్షిస్తున్నాను అనగా దశేంద్రియాల కేంద్రం తమోగుణానికి రాజు. కావున తమోగుణం భగవత్సంబంధమైన విషయాలవైపు బుద్ధిని పోనీకుండా అడ్డగిస్తుంది. లంక అనగా శరీరం. శరీరంలోని విషయవాసనలకు ఆలవాలమైన మాయాప్రవృత్తి గలది మనసు. అందులో తమోగుణం రావణుని బంటు. ఆంజనేయుడు వాయుదేవుని పుత్రుడు. శరీరంలోని రెండు ముక్కు రంధ్రముల ద్వారా వెళ్ళే గాలి ఇడా నాడి, పింగళనాడి. సూర్యచంద్రనాడులు. ఈ నాడుల ద్వారా హంస జపం చేసిన బుద్ధిమంతుడు. ఆంజనేడుయు గుణరాహిత్యుడు. కావున భగవత్సంబంధమైన బుద్ధి తమోగుణాన్ని అణచివేసి మనస్సును జయించితే బుద్ధిమంతుడు. మనస్సును జయించినవాడు పరమపురుషునికి దగ్గరవుతాడు. కావున ఆంజనేయుడు లంకిణిని దెబ్బకొట్టి లంకనుండి తరమివేశాడు అనే దానికి అంతరార్థం మనకు స్పష్టంగా తెలియబడుతోంది. భగవదన్వేషణాబుద్ధి తమోగుణాన్ని పారద్రోలడం అనగా గురూపదేశం పొందిన శిష్యుడు గురుసన్నిధిలో గురుసేవలో నిమగ్నుడై తనలోని త్రిగుణాలను, అరిషడ్వర్గాలను తొలగించుకోవడం బుద్ధిమంతుడవ్వడం, మనసును వశపరుచుకోవడం తద్వారా బ్రహ్మజ్ఞానాన్ని పొందడం అని అంతరార్థం. అపుడు ప్రకృతి (సీత) ని తనలోనే చూసుకుని ఆ ప్రకృతిమాయాలో పడకుండా గురుసూచనలో తన్ను తాను లేకుండా పోవడమే సీతను కనుక్కొని రాముని దగ్గరకు చేర్చడం అనేది రామాయణంలో అంతరార్థం. మరియు తారసారో పనిషత్తులో ఇలా చెప్పబడింది. సీత అంటే పరదేవత అయిన ప్రకృతి అనీ, రాముడు అంటే పరమ పురుషుడనీ లంక అనగా తమోలోకం అని, ఆ తమోలోకమే షట్చక్రాలలోని మూలాధార చక్రం అనీ, ఆ మూలాధారచక్రంలో కుండలినీశక్తి నిద్రిస్తూ ఉంటుంది అని అంతరార్థం. ఆ కుండలినీలో నిద్రిస్తున్న పరాశక్తి సహస్రారంలోని భగవదైక్యం కోసం పరితపిస్తూ యుంటుంది అనేదే సీత లంకలో యుండి రాముని ఆగమనం కోసం పరితపిస్తూ యుంటుంది అనే దానికి అంతరార్థం. ఆంజనేయుడు అనగా సాధకునిలోని భగవదన్వేషణాబుద్ధి లంకలో అనగా తమోగుణప్రధానమైన దశేంద్రియ ప్రవృత్తులు క్రమ్మియున్న చోటుకు తన సాధనాపరమైన జ్ఞానబుద్ధి ద్వారా ప్రవేశించేడు అని అర్థం.

ఆంజనేయుని లంకా ప్రవేశం :- ఆంజనేయుడు వాయుపుత్రుడు. అతడు లంకలో ప్రవేశించి సీతను కనుగొని రాముని వద్దకు ఆమెను చేర్చడాన్కి ప్రయత్నిస్తున్నాడు అనగా కుంభకంతో స్థంభింప చేయబడ్డ వాయువు మూలాధారచక్రంలో నిద్రిస్తున్న కుండలినీ పరాశక్తిని ప్రకాశింపచేసి పైనున్న చక్రాల్లోకి ఆకర్షించి ఆఖరుదైన సహస్రారంలోకి ప్రవేశం కల్పించడానికి సాధకుడు చేసే యోగ సాధనాయత్నాన్ని చేస్తూంది అన్నమాట. అది యోగపరమైన అంతరార్థంగా చెప్పు కోవాలి. మొదటిది జ్ఞానపరమైన అంతరార్థం. ఇట్లు జ్ఞానయోగములు రెండూ కూడా ఇట్లు జ్ఞాన యోగములు రెండూ కూడా అంతరార్థాలుగా వస్తాయి. ప్రకృతియే కుండలినీ శక్తి (సీత).

మండోదరిని సీతగా భ్రమించుట :- ఆంజనేయుడు రావణుని అంతఃపురంలో సీతకోసం వెదుకుతూ "బంగారుకాంతి కలది, ఇష్టురాలుగా ఉన్నది, అంతఃపురేశ్వరియై యున్న మండోదరిని చూసి రూపయౌవన సంపద సమానంగా యున్న కారణమున ఈమే సీతాదేవి కాదు గదా! అనే సందేహములో మునిగి అంతలోనే తేరుకొని "రామునితో కాక వేరొకరితో అంతఃపురంలో సీత నిద్రించదు కదా అని తెలివి తెచ్చుకొని ఈమె సీతాదేవి కాదు అని నిశ్చయించుకొనెను. ఇక్కడ మండోదరి గురించి చెప్పుకోవాలి. మండోదరి అనగా తెల్లనిది, సాత్వికగుణవృత్తి ప్రధానమైనది. రజోగుణం పాలు కొంత కలిసిన సత్త్వగుణం మండోదరి లక్షణంగా చెప్పుకోవాలి. దశేంద్రియవృత్తుల, మనోవాసనల ప్రభావముల ఇంద్రియ గుణప్రభావములు వేగమును తగ్గించే గుణము గలది మండోదరి. మండోదరి రావణుని కౌగిలించుకుని పరుండినది. అనగా దశేంద్రియ మనోవాసనలతో కలిసియుండి వాటి ప్రభావాన్ని తగ్గించే గుణం కలది అని అర్థం. సాధకునిబుద్ధి ఇంద్రియాల వేగం అణిచివేస్తూనే ఇంద్రియాలతో సుఖపడి ఉండటం వల్ల కూడా ముక్తి రావచ్చని ముందుగా భ్రమించే లక్షణం గల్టి వుండటటమే ఆంజనేయుడు మండోదరిని సీత అని భ్రమించడం. తర్వాత తెలివి తెచ్చుకొని అనగా సాధకుని బుద్ధి వివేచనా దృష్టితో పరిశీలించి ఇంద్రియ సుఖం కోసం ప్రాకులాడక కేవలం ఆనందరూప పరమాత్మతో ఐక్యానుసంధానం జరిపించడాన్నే నిర్ణయించుకున్నదని అర్థం.

(ఇంకా ఉంది)

రచన :
పరిపూర్ణబోధాచార్య
గుర్రాల మోహనరావు ఆర్యులు
అధ్యక్షులు, శ్రీ భీంపల్లి గడ్డయ్యార్య
కేంద్ర భక్తసమాజం
విశాఖపట్టణం, సెల్ : 9848482843



అత్యాధునిక వైద్య సాంకేతికతకు చిరునామాగా ఎపిక్ ఇంటర్నేషనల్ హాస్పిటల్స్



హైదరాబాద్, నవంబర్ 23 (సత్య దీపిక ఉదయం విలేకరి) : ఆధునిక వైద్య సాంకేతిక పరిజ్ఞానాన్ని సామాజిక సేవా దృక్పథంతో అనుసంధానిస్తూ, నాణ్యమైన వైద్య సేవలను సామాన్య ప్రజలకు సైతం అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఎపిక్ ఇంటర్నేషనల్ హాస్పిటల్స్ వైద్యరంగంలో విశిష్ట గుర్తింపు పొందాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి, మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేవీ కృష్ణ కుమార్ నేతృత్వంలోని ప్రముఖుల మిత్రబృందం ఆకాంక్షించింది. ప్రముఖ వైద్యులు డాక్టర్ బాలాజీ పటేల్ కోలా, కోలా అండ్ కోలా గ్రూప్ చైర్మన్ కేవీ పటేల్ ఆహ్వానం మేరకు హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎపిక్ ఇంటర్నేషనల్ హాస్పిటల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వ్యవస్థాపకులు డాక్టర్ బాలాజీ పటేల్ కోలాతో పాటు ఆయన సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఆధునిక వైద్యరంగంలో చోటుచేసుకుంటున్న సాంకేతిక పరిణామాలకు అనుగుణంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిజ్ఞానాన్ని అనుసంధానిస్తూ, అత్యాధునిక వైద్య పరికరాలు, సమగ్ర వైద్య మౌలిక సదుపాయాలతో ఆసుపత్రిని తీర్చిదిద్దిన తీరు విశేషంగా ఆకట్టుకుంది. వైద్య సేవలతో పాటు రోగుల మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యతనిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణం, విశాలమైన ప్రాంగణం, ఆధునిక సౌకర్యాలతో ఆసుపత్రిని రూపొందించడం అభినందనీయమని ప్రముఖులు పేర్కొన్నారు.

వైద్య సాంకేతికత ఎంతగా అభివృద్ధి చెందినప్పటికీ, వైద్య సేవల్లో మానవీయత, సేవాభావం, రోగుల పట్ల బాధ్యత అత్యంత ముఖ్యమని ఈ సందర్భంగా వారు అభిప్రాయపడ్డారు. అత్యాధునిక వైద్య పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగించుకుంటూ, అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల సేవలతో నాణ్యమైన చికిత్స అందించాలని, ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా సామాన్యులకు సైతం మెరుగైన వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని ఆకాంక్షించారు. సేవనే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతూ ఎపిక్ ఇంటర్నేషనల్ హాస్పిటల్స్ వైద్యరంగంలో ఒక విశిష్ట సంస్థగా ఎదగాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులను అభినందించారు. కోలా బ్రదర్స్ ను శాలువాలతో పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ తెలుగు అసోసియేషన్ ఉపాధ్యక్షుడు, రైల్వే రంగ సంస్థ ఇర్కాన్ ఇంటర్నేషనల్ న్యూఢిల్లీ జనరల్ మేనేజర్ మెండు చక్రపాణి, విశ్రాంత ఐఏఎస్ అధికారి, కృష్ణా జిల్లా మాజీ కలెక్టర్ లక్ష్మీకాంతం, విశ్రాంత కమర్షియల్ ట్యాక్స్ అధికారి పీవీ రావు, విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి కామాక్షి, జీవిర్ ప్రసాద్ దంపతులు, వి. ప్రవీణ్, సుధీర్ మండల, క్లౌడ్ టైలర్ సుస్మిత, కరిష్మా, లీలా మనోహర్ బొండాడ, ఎన్‌యూజే (ఇండియా) న్యూఢిల్లీ ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్, దాసరి చంద్రశేఖర్, వాక తిరుమలరావు, కే. వెంకట్, సోమశేఖర్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

సర్పంచ్ అభ్యర్థి పరస లక్ష్మీ దుర్గ మురళిని గెలిపిద్దాం!



నర్సాపురం నవంబర్ 23 సత్యదీపిక ఉదయం విలేకరి. సర్పంచ్ అభ్యర్థి పరస లక్ష్మీ దుర్గ మురళి కి మద్దతుగా భారీ ఎన్నికల ప్రచారం లక్ష్మినేశ్వరం గ్రామ పంచాయతీ సర్పంచ్ పదవికి పోటీ చేస్తున్న పరస లక్ష్మీ దుర్గ మురళి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ గ్రామంలో ఎన్నికల భారీ ప్రచారం చేశారు నాయకులు గుండు బోయిన రామకృష్ణ, పరస శీను ఆధ్వర్యంలో గ్రామంలోని పలు వీధుల్లో భారీ ఎత్తున ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండు బోయిన రామకృష్ణ పరస శ్రీను మాట్లా డుతూ, గ్రామ సమగ్రాభివృద్ధి మరియు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పరస లక్ష్మీ దుర్గ మురళి బరిలో నిలిచారని తెలిపారు. లక్ష్మణస్వామి పంచాయితీ ఎన్నికల్లో ఓటర్లం దరూ విజ్ఞతతో ఆలోచించి, బ్యాలెట్ పేపర్‌పై ఉన్న 'బుట్ట' గుర్తుపై ఓటు వేసి, పరస లక్ష్మీ దుర్గ మురళి ని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు మరియు మద్దతుదారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

యెంట్రుకోన గ్రామంలో జోరుగా సర్పంచ్ అభ్యర్థి చుటుగుల్ల శాంతకుమారి ఎన్నికల ప్రచారం
ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలుస్తూ మద్దతు కోరుతున్న శాంతకుమారి, భర్త సత్యనారాయణ



అల్లవరం, నవంబర్ 24 (సత్యదీపిక ఉదయం): గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో యెంట్రుకోన గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. సర్పంచ్ అభ్యర్థి చటుగుల్ల శాంతకుమారి తన భర్త చుటుగుల్ల సత్యనారాయణతో కలిసి గ్రామంలోని వివిధ ప్రాంజుల్లో ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంటికి వెళ్లి గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ తమకు మద్దతు ఇవ్వాలని కోరుతున్నారు–ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేస్తున్నారు. గ్రామంలో తాగునీటి సౌకర్యం, రహదారుల అభివృద్ధి, వీధి దీపాలు, పారిశుధ్యం, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు ప్రజలకు వివరిస్తున్నారు.గ్రామంలోని ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉంటూ ప్రజల అవసరాలను గుర్తించి, గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరినీ భాగస్వాములను చేస్తామని వారు చెబుతున్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులు, ఆదరణ, మద్దతు తమకు ఎంతో ముఖ్యమని వారు పేర్కొంటున్నారు.

తుపాన్ బాధితులకు స్వచ్ఛంద సంస్థలు సహకారం



మలికిపురం, నవంబర్ 23 (సత్యదీపిక ఉదయం విలేకరి) – మలికిపురం మండలం గూడపల్లి పల్లిపాలెం గ్రామంలో ఆర్నాబ్ తుపాన్ కు దెబ్బ తిన్న కుటుంబాలకు కోటాక్ మహేంద్ర కంపెనీ చొరవతో సీడ్స్ సంస్థలు కలిసి బాధిత కుటుంబాలకు పరిశుభ్రత కిట్టులు షెల్టర్ కిట్టు లు అందించటం జరిగింది ఈ సమావేశంలో సీడ్స్ సంస్థ ప్రతినిధి కె దామిన్ మాట్లాడుతూ... గ్రామంలో తుపాన్ ప్రభావంతో ఇల్లు దెబ్బ తిన్న కుటుంబాలకు సహాయం అందజేయడం జరిగిదన్నారు ఈ కార్యక్రమంలో యల్లమెల్లి త్రిమూర్తులు, వాలంటీర్స్ దీపాటి.కరుణ,యడ్ల. మహేంద్ర, చెవ్వాకుల. మధు,సరేళ్ల. సాంబమూర్తి, గుబ్బల. కోటేశ్వరరావు, సిహెచ్. వీర వెంకట సత్యనారాయణ గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ వేళ గుట్టుగా సామాజిక తనిఖీలా?

- 18వ విడత సోషల్ ఆడిట్ షెడ్యూల్‌పై అధికారుల గోప్యత.. మండలంలో చర్చనీయాంశం !

- నిధుల ఖర్చు, గ్రామాల వివరాలపై దాపరికం ఎందుకని స్థానికుల ప్రశ్నలు !

కాట్రేనికోన, నవంబర్ 23 (సత్య దీపిక ఉదయం విలేకరి): స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉండగా, ఉపాధి హామీ పథకానికి సంబంధించి 18వ విడత సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) నిర్వహించేందుకు అధికారులు హడావుడి చేయడం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. అధికారులంతా ఎన్నికల విధుల్లో తీరిక లేకుండా ఉన్న సమయంలో ఈ తనిఖీలను తెరపైకి తేవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

వివరాల వెల్లడిలో అధికారుల గోప్యత!

గ్రామాల్లో కొత్త ప్రజాప్రతినిధులు ఎన్నికవుతున్న తరుణంలో ఎన్నికల సందడి కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో ఉపాధి హామీ పథకం, (వీబీ-జీ రామ్‌జీ) పనులకు సంబంధించి 18వ విడత సామాజిక తనిఖీ షెడ్యూల్‌పై అధికారులు తీవ్ర గోప్యత పాటిస్తున్నారు. కాట్రేనికోన మండలంలోని ఏయే గ్రామాల్లో తనిఖీలు నిర్వహిస్తున్నారు, ఏ ఆర్థిక సంవత్సరం నుంచి ఏ సంవత్సరం వరకు పనులను పరిశీలిస్తున్నారు, ఆయా పనులకు ఎంతమేర నిధులు ఖర్చు చేశారు వంటి కనీస వివరాలు కూడా ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది.

గ్రామసభల నిర్వహణపై నీలినీడలు !

నిబంధనల ప్రకారం సామాజిక తనిఖీలకు ముందు గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి, గ్రామసభల ద్వారా ప్రజల సమక్షంలో పనుల వివరాలను చదివి వినిపించాలి. కానీ, కనీసం మండల పాత్రికేయులకు కూడా షెడ్యూల్ సమాచారం ఇవ్వకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికల కోడ్ కారణంగా ప్రజలు గుమిగూడటం, ప్రజాప్రతినిధులు హాజరుకావడంపై ఆంక్షలు ఉన్న నేపథ్యంలో.. ఈ తనిఖీలు నామమాత్రంగానే సాగుతాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.



అక్రమాలను కప్పిపుచ్చేందుకేనా?

ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం కోసం నిర్వహించాల్సిన సామాజిక తనిఖీల విషయంలో ఈ దాపరికం ఎందుకని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. గతంలో జరిగిన పనుల్లోని లోటుపాట్లు, నిధుల దుర్వినియోగాన్ని కప్పిపుచ్చుకునేందుకే అధికారుల ఎన్నికల బిజీని ఆసరాగా చేసుకుని గుట్టుచప్పుడు కాకుండా తనిఖీలు ముగించాలని చూస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఏపీవో, ఎంపీడీవో వెంటనే స్పందించాలని డిమాండ్ !

ఎన్నికల విధుల ఒత్తిడిలో ఉన్న అధికారుల పర్యవేక్షణలో ఈ తనిఖీలు పారదర్శకంగా జరిగే అవకాశం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా కాట్రేనికోన మండల ఉపాధి హామీ పథకం ఏపీవో మరియు ఎంపీడీవో వెంటనే స్పందించి 18వ విడత సామాజిక తనిఖీ షెడ్యూల్, నిధుల ఖర్చు వివరాలను బహిరంగపరచాలని, ఎన్నికల కోడ్ ముగిశాకే ప్రజల సమక్షంలో పారదర్శకంగా తనిఖీలు నిర్వహించాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

కూటమి విజయంలో ఎంపీ మహేష్ పాత్ర కీలకం

- ఏలూరు నియోజకవర్గంలో శ్రీ కృష్ణుడుగా కీలక భూమిక

- జంగారెడ్డిగూడెం, నూజివీడు మున్సిపాలిటీల్లో ఏలూరు కార్పొరేషన్ లో విజయదుందుభి

- పోలవరం తెదేపా నేత పూనెం శశికళ అభినందనలు

- దుస్సాలువ తో సత్కారం.. పోలవరం అభివృద్ధికి సహకరించ మని విజ్ఞప్తి

జంగారెడ్డిగూడెం, నవంబర్ 23 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – ఏలూరు పార్లమెంట్ పరిధిలో కూటమి అభ్యర్థులు ఏలూరు కార్పొరేషన్ నూజివీడు, జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీల్లో ఘన విజయం సాధించిన నేపథ్యంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను తెలుగు దేశం పార్టీ నాయకురాలు పూనెం శశి కళ దుస్సాలు వతో సత్కరించి శుభాభినందనలు తెలిపారు. సోమవారం జంగారెడ్డిగూడెం మున్సిపల్ కౌన్సిల్ ప్రమాణస్వీకార కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎంపీ మహేష్ కుమార్ కు ఆమె ముందుగా పోలవరం నియోజకవర్గం తరపున బొకే ఇచ్చి శుభా కాంక్షలు తెలీజేశారు.ఈ సందర్భంగా తనను కలిసి న మీడియా ప్రతినిధులతో మాట్లాడు తూ మిత్ర ధర్మం పాటిస్తూ కూటమి నాయకులను ఒక్క తాటి మీద కు తేవటంలో యదు వంశం లో శ్రీ కృష్ణ భగవానుడి పాత్ర తరహా లో ఆయన నొప్పించక తానొవ్వక అనే విధానం అవాలంభించారని శశికళ కొనియాడారు. పోలవరం నియోజకవర్గం లో తమ మామగారు దివంగతపూనెం సింగన్న దొర ఎమ్మెల్యే గా వున్న సమయం లో కూడా ఇదే రీతిలో నియోజకవర్గం తో పాటు మెట్ట ప్రాంత నియోజకవర్గం లో పార్లమెంట్ పరిధిలోను ఇదే తీరు లో తెదేపా విజయ దుందుభి మోగించినట్టు ఆమె గుర్తు జేశారు. ప్రస్తుతం జరుతున్న పంచాయతీ



ఎన్ని కల్లో కూడా గుర్తు లేక పోయి నా అభివృద్ధి కి చిరునామాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వం లో సమిష్టిగా కూటమి నాయకులు పని చేస్తున్నారని హర్షం తెలిపారు. ప్రజా సంక్షేమమే అజెండా గా అభివృద్ధి కొలమానం గా రాజకీయాలకు అతీతంగా ఎంపీ మహేష్ కుమార్ ఏలూరు నియోజకవర్గం లో చేపడుతున్న కార్యక్రమాలు సత్ ఫలితాలనిస్తున్నాయని కొనియాడారు. ఆయన అదే విధానం మిగతా ప్రాంతాల్లో అమలు చేయండని కోరటం రాజకీయాల్లో సరి కొత్త భాష్యం కు నాంది అని శశికళ వివరిం చారు. అలాగే ఏజెన్సీ మెట్ట ప్రాంతాల అభివృద్ధి కి తాను ప్రాణాళిక అందిస్తానని చెప్పటం గొప్ప అంశం అన్నారు. రాజకీయ అనుభవం లేకపోయినా అభివృద్ధికి బాటలు వేయటమే నిజమైన రాజకీయం అని మహేష్ కుమార్ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయటం పరిణితి చెందిన రాజకీయ నాయకులను గుర్తు చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా లో వెనుక బడ్డ పోలవరం నియోజకవర్గం పై ఎంపీ ప్రత్యేక దృష్టిపెట్టాలని ఈ సందర్భంగా ఆమె విజ్ఞప్తిచేశారు.

గోదావరి ఆటో యూనియన్ సభ్యులు కౌన్సిలర్ పతివాడ మార్కండేయులుకు ఘన సన్మానం



నర్సాపురం, నవంబర్ 23 (సత్య దీపిక ఉదయం ప్రతినిధి) – గోదావరి ఆటో యూనియన్ మరియు గంటాలమ్మ యూత్ సభ్యుల నేతృత్వంలో, 6వ వార్డు కౌన్సిలర్‌గా ఘన విజయం సాధించి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పతివాడ మార్కండేయులు ని సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అభిమానులు, యూనియన్ సభ్యులు ఆయనకు గజమాల వేసి, కిరీటంతో సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పతివాడ మార్కండేయులు మాట్లాడుతూ..."నన్ను నమ్మి ఆరవ వార్డు కౌన్సిలర్‌గా గెలిపించిన వార్డు ప్రజలకు, నా విజయానికి అహర్నిశలు కృషి చేసిన గోదావరి ఆటో యూనియన్ మరియు గంటాలమ్మ యూత్ సభ్యులకు 6వ వార్డు ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు." "మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా, ఆరవ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాను." "వార్డు లోని మౌలిక సదుపాయాల కల్పన, తాగునీరు, డ్రైనేజీ వంటి సమస్యల పరిష్కారానికి నా వంతు పూర్తి కృషి చేస్తాను. మీ అందరి సహకారంతో మన వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతాను" అని కౌన్సిలర్ పతివాడ మార్కండేయులు అన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరి ఆటో యూనియన్ నాయకులు, గంటాలమ్మ యూత్ సభ్యులు, వార్డు పెద్దలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కౌన్సిలర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

సమష్టి కృషితో ముమ్మిడివరాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దాలి: ప్రభుత్వ విప్ దాట్ల సుబ్బరాజు !

ముమ్మిడివరం, నవంబర్ 23 (సత్య దీపిక ఉదయం విలేకరి): ముమ్మిడివరం నగర పంచాయతీ నూతన చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన శ్రీమతి గుబ్బల గంగా రత్న భవానికి, వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన శ్రీమతి ములపర్తి దుర్గా మహేశ్వరికి మరియు వార్డు కౌన్సిలర్లకు ప్రభుత్వ విప్, ముమ్మిడివరం శాసనసభ్యులు దాట్ల సుబ్బరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టితో కూడిన నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ & విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సంపూర్ణ సహకారంతో కూటమి ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. నూతన పాలకవర్గం ప్రజలు తమపై ఉంచిన అపార నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, రాజకీయాలకు అతీతంగా ప్రతి వార్డులో పర్యటించి పారిశుద్ధ్యం, సురక్షిత తాగునీటి సరఫరా, అంతర్గత సిమెంట్ రహదారులు, భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. పాలకమండలి సభ్యులందరూ పూర్తి సమన్వయంతో పనిచేసి ముమ్మిడివరం నగర పంచాయతీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన, సుందరమైన పట్టణంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దాట్ల పృథ్వీరాజ్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షులు గుత్తుల సాయి, నగర పంచాయతీ టీడీపీ అధ్యక్షులు కట్టా సత్తిబాబు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అధికారులు, పట్టణ ప్రజలు మరియు మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలి - నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లకు కాశీబుగ్గ పోలీసుల అవగాహన.. ఎన్నికల కోడ్‌పై డీఎస్పీ దిశానిర్దేశం

పలాస, నవంబర్ 23 (సత్యదీపిక ఉదయం బ్యూరో) : గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, స్వేచ్ఛాయుతంగా నిర్వహించేందుకు కాశీబుగ్గ పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా పలాస మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో ఎన్నికల బరిలో నిలిచిన సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులతో పాటు వారి పోలింగ్ ఏజెంట్లకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. కాశీబుగ్గ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన ఈ సమావేశంలో డీఎస్పీ పొన్నాని ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలీసుల ఆదేశాలు, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలపై అభ్యర్థులకు వివరించారు. ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా ఎలాంటి చర్యలకు పాల్పడరాదని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు నగదు, మద్యం, బహుమతులు పంపిణీ చేయడం, ఓటర్లను బెదిరించడం, భయభ్రాంతులకు గురిచేయడం, బలవంతంగా ఓట్లు వేయించుకోవడం వంటి చర్యలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ప్రత్యర్థులపై వ్యక్తిగత విమర్శలు, తప్పుడు ప్రచారాలకు దూరంగా ఉండాలని స్పష్టం చేశారు. అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో భాగంగా ర్యాలీలు, బహిరంగ సభలు, ఊరేగింపులు నిర్వహించాలంటే సంబంధిత అధికారుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో రాజకీయ విభేదాలతో ఘర్షణలకు దిగకుండా సంయమనం పాటించాలని, ప్రతి ఓటరు తన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా సహకరించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో కాశీబుగ్గ పోలీస్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్ పాల్గొని ఎన్నికల నిర్వహణలో పోలీసులకు సహకరించాలని అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లకు సూచించారు. పలాస మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా సజావుగా జరిగేలా అభ్యర్థులు, రాజకీయ నాయకులు, ప్రజలు పోలీసులకు, ఎన్నికల అధికారులకు సహకరించాలని కాశీబుగ్గ పోలీసులు విజ్ఞప్తి చేశారు.



అక్రమ మద్యం రవాణాను అడ్డుకున్న స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్‌కు జిల్లా ఎస్పీ అభినందనలు

- బుచ్చయ్యపేట మండలంలో 144 మద్యం సీసాల స్వాధీనం

- కానిస్టేబుల్ జి.వెంకటరావు కు ప్రశంసా పత్రం, నగదు రివార్డు అందజేసిన ఎస్పీ తుహిన్ సిన్హా

- రానున్న పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలి: జిల్లా ఎస్పీ

అనకాపల్లి, నవంబర్ 23 (సత్యదీపిక ఉదయం బ్యూరో) – విధి నిర్వహణలో అప్రమత్తతను ప్రదర్శించి అక్రమ మద్యం రవాణాను అడ్డుకున్న స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ జి.వెంకటరావును అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ప్రత్యేకంగా అభినందించారు. వివరాల్లోకి వెళితే.. గత రాత్రి బుచ్చయ్యపేట నుండి చోడవరం వెళ్లే మార్గంలో (పోలేపల్లి వెళ్లే దారిలో) గాడి వారి పాకలు వద్ద కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ద్విచక్ర వాహనంపై ఒక గోనె బస్తాను అనుమానాస్పదంగా తీసుకుని వేగంగా వెళుతున్నారు. దీనిని గమనించిన స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ జి.వెంకటరావు వారిని వెంబడించారు. పోలీసులను గమనించిన నిందితులు వాహనాన్ని మరింత వేగంగా నడుపుతూ పొలం గట్టుపైకి వెళ్లి, ఆ గోనె బస్తాను అక్కడే వదిలేసి పరారయ్యారు. ఆ బస్తాను పరిశీలించగా అందులో 144 (180మీ) మద్యం సీసాలు ఉన్నట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న స్థానిక బుచ్చయ్యపేట పోలీస్ ఎస్ఐ మనోజ్ కుమార్ మరియు సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. పరారైన నిందితుల కోసం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సమయస్ఫూర్తితో వ్యవహరించి అక్రమ మద్యాన్ని పట్టుకోవడంలో కీలక పాత్ర పోషించిన స్పెషల్ బ్రాంచ్ కానిస్టేబుల్ జి.వెంకటరావు ను ఈ సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ తుహిన్ సిన్హా పోలీసు సిబ్బంది అందరూ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. గ్రామాల్లో ఎటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. అక్రమ మద్యం రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని, విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచే సిబ్బందికి తగిన ప్రోత్సాహం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ వి.బాబ్జి రావు, సీఐ ఎస్.బాల సూర్యారావు పాల్గొన్నారు.



అభివృద్ధి కోసం మరో అవకాశం ఇవ్వండి :

సర్పంచ్ అభ్యర్థి దాసరి సుమలత సాయిబాబు

ముమ్మిడివరం, నవంబర్23 (సత్యదీపిక ఉదయం విలేకరి): ముమ్మిడివరం మండలం కొత్తలంక గ్రామ సర్వతోముఖాభివృద్ధే లక్ష్యంగా ఈ నెల 26న జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తనకు మరో అవకాశం కల్పించాలని సర్పంచ్ అభ్యర్థి శ్రీమతి దాసరి సుమలత సాయిబాబు గ్రామ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గతంలో 2013-2019 మధ్య కాలంలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నప్పుడు, అప్పటి ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు సహకారంతో గ్రామంలో నూతన పంచాయతీ భవనం, పశువైద్యశాల, అంగన్‌వాడీ మరియు పాఠశాల



భవనాలతో పాటు దాదాపు 6.50 కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్లు, ఇంటింటికీ మరుగుదొడ్లు, ఎల్ఈడీ వీధి దీపాలు మరియు రైతుల



కోసం కోట్లాది రూపాయలతో బ్రిడ్జిలు, తూములు నిర్మించి కొత్తలంకను ముమ్మిడివరం మండలంలోనే ప్రథమ స్థానంలో నిలిపామని ఆమె గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో గ్రామంలో మిగిలిన అన్ని ప్రాంతాల్లో సిమెంట్ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, ఇంటింటికీ రక్షిత తాగునీరు, అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, మెరుగైన వైద్య మరియు విద్యా సదుపాయాలతో పాటు పచ్చదనం, పరిశుభ్రతతో కూడిన ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. కావున, నవంబర్ 26 గురువారం ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరగనున్న పోలింగ్‌లో ఓటర్లందరూ తమ అమూల్యమైన ఓటును "కత్తెర" గుర్తుపై వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు.

తెలుగుదేశం పార్టీ అధిష్టానం సీనియర్లకు సముచిత స్థానం కల్పించింది

నరసాపురం, నవంబర్23 (సత్యదీపిక ఉదయం విలేకరి): మున్సిపల్ వైస్ చైర్మన్ పదవిని పార్టీ సీనియర్ నాయకులకు కేటాయించడంపై తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నరేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా భూపతి నరేష్ మాట్లాడుతూ, మున్సిపల్ వైస్ చైర్మన్ పదవి కోసం ఆశావాహులు ఎంతోమంది ఉన్నప్పటికీ, పార్టీ కోసం మొదటి నుండి కష్టపడిన సీనియర్ నాయకులకు అధిష్టానం సముచిత స్థానం కల్పించిందని తెలిపారు. మొదటి రెండున్నర సంవత్సరాల కాలానికి సీనియర్ నాయకులు కాగిత వెంకటేశ్వరరావుకి, ఆ తర్వాతి రెండున్నర సంవత్సరాల కాలానికి సీనియర్ నాయకురాలు శ్రీమతి తిరుమని శశిదేవికి మున్సిపల్ వైస్ చైర్మన్ పదవులను కేటాయిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు. సీనియర్ల సేవలను గుర్తించి వారికి తగిన గౌరవం ఇచ్చినందుకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ కి నరసాపురం నియోజకవర్గ కార్యకర్తల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. నూతన వైస్ చైర్మన్ల ప్రమాణ స్వీకారోత్సవం జరగనున్న నేపథ్యంలో, పార్టీ కోసం నిస్వార్థంగా కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి తెలుగుదేశం పార్టీలో ఎల్లప్పుడూ సముచిత స్థానం, గుర్తింపు ఉంటాయని భూపతి నరేష్ స్పష్టం చేశారు.



పిల్లంకలో కూటమి సర్పంచ్ అభ్యర్థి గెడ్డం లక్ష్మణరావు ముమ్మర ప్రచారం

తాళ్లరేవు, నవంబర్ 20 (సత్య దీపిక ఉదయం) : తాళ్లరేవు మండలం పిల్లంక గ్రామంలో తెలుగుదేశం పార్టీ కూటమి సర్పంచ్ అభ్యర్థి గెడ్డం లక్ష్మణరావు ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరంగా నిర్వహించారు. పిల్లంక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ డీసీ సాగి బాబ్జిరాజు ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం ప్రారంభమైంది. ఈ సందర్భంగా కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామంలోని వివిధ ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ గెడ్డం లక్ష్మణరావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. గ్రామ అభివృద్ధికి కృషి చేసే నాయకుడికి అవకాశం కల్పించాలని, కూటమి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి గెడ్డం లక్ష్మణరావు మాట్లాడుతూ, ఎన్నికల్లో తనకు కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని గ్రామ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. గ్రామ అభివృద్ధికి, ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో గ్రామ టీడీపీ అధ్యక్షుడు భూపతి రాజు బుచ్చిరాజు, స్థానిక కూటమి నాయకులు వాసంశెట్టి విష్ణుమూర్తి, సాగి రవిరాజు, ఉప్పలపాటి రవి, సాగి వర్మ, సాగి వాసు, కట్ట ప్రసాదం, జుత్తుగా శ్రీనివాస, లంక ఆనంద్, వినకోటి వీరబాబు తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్లంకుర్రు పీఠం ఎవరిదో?

... హోరాహోరీగా సర్పంచ్ ఎన్నికల పోరు!

కూటమి అభ్యర్థి ఇసుకపట్ల, వైసీపీ మద్దతుదారు నాతి మధ్య రసవత్తర సమరం!

సానుభూతి, అధికార బలం ఒకవైపు.. స్థానిక పట్టు, సంక్షేమ నినాదం మరోవైపు!

నవంబర్ 26న పోలింగ్.. మధ్యాహ్నం 2 గంటల నుంచే ఓట్ల లెక్కింపు!



కాట్రేనికోన, నవంబర్ 23 (సత్య దీపిక ఉదయం విలేకరి): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కాట్రేనికోన మండలం పరిధిలోని పల్లంకుర్రు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల సమరం తుది అంకానికి చేరుకుంది. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఈ నెల 26వ తేదీన పోలింగ్ జరగనుండటంతో గ్రామంలో రాజకీయ వేడి తారాస్థాయికి చేరింది. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు మాత్రమే పోలింగ్ జరగనుండటం, అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు వెల్లడించనుండటంతో గ్రామస్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. సర్పంచ్ పీఠాన్ని కైవసం చేసుకునేందుకు ఇద్దరు ప్రధాన అభ్యర్థులు బరిలో నిలవడంతో ఈ ఎన్నిక ఇరు వర్గాలకు ప్రతిష్ఠాత్మకంగా మారింది. ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థిగా ఇసుకపట్ల వెంకటేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మద్దతుతో నాతి సత్యనారాయణ పోటీపడుతుండటంతో పల్లంకుర్రులో హోరాహోరీ పోరు నెలకొంది.

సానుభూతి వర్కౌట్ అయ్యేనా?...సామాజిక సమీకరణాల లెక్కలేంటి?

ఈ ఎన్నికల్లో గత పరిణామాలు, సామాజిక వర్గాల సమీకరణాలు ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. గత పంచాయతీ ఎన్నికల్లో ఇసుకపట్ల వెంకటేశ్వరరావు భార్య సర్పంచ్ బరిలో నిలిచి ఓటమి పాలయ్యారు. ఆ ఓటమి తాలూకు సానుభూతి ఈసారి తనకు కలిసి వస్తుందని వెంకటేశ్వరరావు వర్గం ఆశిస్తోంది. మరోవైపు, స్థానికంగా ఉన్న బలమైన పరిచయాలు, మత్స్యకార సామాజిక వర్గ ఓట్లపై నమ్మకం, వ్యక్తిగత ప్రజా సంబంధాలను నమ్ముకుని నాతి సత్యనారాయణ తన వ్యూహాలకు పదును పెడుతున్నారు. జీవనోపాధి కోసం ఇతర ప్రాంతాల్లో ఉంటున్న గ్రామ ఓటర్లను పోలింగ్ రోజున గ్రామానికి రప్పించేందుకు ఇరు వర్గాల నాయకులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు.

ఎవరి ధీమా వారిదే!

ప్రచారంలో ఇరు వర్గాలు తమదైన శైలిలో ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నందున, స్థానిక సంస్థల్లోనూ అధికార పార్టీ అభ్యర్థిని గెలిపిస్తేనే గ్రామానికి నిధులు మంజూరై అభివృద్ధి సాధ్యమవుతుందని ఇసుకపట్ల వెంకటేశ్వరరావు ధీమా వ్యక్తం చేస్తున్నారు. దీనికి భిన్నంగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హామీల అమలులో జాప్యం జరుగుతోందని వైసీపీ మద్దతుదారులు విమర్శిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలు ఇంకా మర్చిపోలేదని, ఆ అభిమానమే తనను గెలిపిస్తుందని నాతి సత్యనారాయణ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు.

మౌలిక వసతులపైనే ఓటర్ల చూపు!

పార్టీల ఎత్తుగడలు, రాజకీయ సమీకరణాలు ఎలా ఉన్నా.. పల్లంకుర్రు ఓటర్లు మాత్రం స్థానిక సమస్యల పరిష్కారానికే పెద్దపీట వేస్తున్నారు. గ్రామంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. అంతర్గత సిమెంట్ రహదారుల నిర్మాణం, మురుగునీటి పారుదల (డ్రైనేజీ) వ్యవస్థ ఆధునీకరణ, వీధి దీపాల నిర్వహణ మరియు పారిశుధ్యం వంటి కనీస మౌలిక సదుపాయాల కల్పనపై అభ్యర్థుల నుండి స్పష్టమైన హామీలను ఆశిస్తున్నారు. ఎన్నికల వేళ ఇచ్చే హామీలకే పరిమితం కాకుండా, గెలిచిన తర్వాత గ్రామాన్ని అభివృద్ధి పథంలో ఎవరు నడిపిస్తారన్న దానిపై గ్రామస్థుల్లో విస్తృత చర్చ జరుగుతోంది.

ఉత్కంఠ రేపుతున్న తుది విడత ప్రచారం!

పోలింగ్‌కు సమయం దగ్గరపడుతుండటంతో గ్రామంలో ప్రచార హోరు పెరిగింది. ఉదయం నుండి రాత్రి వరకు అభ్యర్థులు తమ అనుచరులతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. మైకుల హోరు, మద్దతుదారుల నినాదాలతో పల్లంకుర్రు వీధులు సందడిగా మారాయి. కూటమి బలం, సానుభూతి ఒకవైపు... వ్యక్తిగత ఆదరణ, సామాజిక వర్గ అండ మరోవైపు ఉన్న ఈ రసవత్తర పోరులో నవంబర్ 26న పల్లంకుర్రు ఓటర్లు ఎవరికి పట్టం కడతారో తెలియాలంటే ఫలితాలు వెలువడే వరకు వేచి చూడాల్సిందే!

పట్టణ సమస్యలపై కొత్త మున్సిపల్ పాలకవర్గం తక్షణమే స్పందించాలి

టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నరేష్



నర్సాపురం నవంబర్ 23 సత్యదీపిక ఉదయం విలేకరి – కొత్తగా కొలువుదీరిన మున్సిపల్ పాలకవర్గం పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నరేష్ కోరారు. సోమవారం టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నరేష్ ఉదయం జిల్లా రిపోర్టర్ దివి న్యూస్ ఛానల్ మీడియాతో మాట్లాడుతూ పట్టణంలోని ప్రధాన సమస్యల చిట్టాను కొత్త పాలకవర్గం ముందుంచారు. ఈ సందర్భంగా భూపతి నరేష్ మాట్లాడుతూ ఈ క్రింది అంశాలను ప్రస్తావించారు: డంపింగ్ యార్డ్ సమస్య కొత్త పాలకవర్గం స్పందించి డంపింగ్ యార్డ్ ను శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి భూపతి నరేష్ అన్నారు.

డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల: చిన్నపాటి వర్షం కురిసినా పట్టణంలోని ప్రధాన కూడళ్లు చెరువులను తలపిస్తున్నాయని, దీనివల్ల వాహన దారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు నిలవకుండా తక్షణమే డ్రైనేజీ వ్యవస్థను ఆధునీకరించాలని సూచించారు. తాగునీటి సరఫరా: పట్టణ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన తాగునీటిని నిరంతరాయంగా అందించేందుకు పాలకవర్గం చర్యలు తీసుకోవాలని కోరారు.

పట్టణ సుందరీకరణ: పట్టణాన్ని ఒక సుందరమైన కోణంగా (సుందరవనంగా) తీర్చిదిద్ది, పరిశుభ్రతకు పెద్దపీట వేయాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని సెంటర్ లైటింగ్ మరియు గోదావరి గొట్టిన ఉన్న లైట్లు అన్ని కూడా తక్షణమే కొత్తవి వేసి ప్రజల మన్నలను అందుకోవాలని జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి భూపతి నరేష్ అన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్నుకున్న కొత్త పాలకవర్గం, ఈ సమస్యలపై తక్షణమే స్పందించి యుద్ధప్రాతిపదికన పరిష్కారం చూపాలని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి నరేష్ విజ్ఞప్తి చేశారు.

ఎన్నికల వేళ శాంతిభద్రతలపై పోలీసుల ప్రత్యేక నిఘా

గరుడఖండిలో గ్రామస్తులకు అవగాహన.. నిబంధనలు

ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎస్పీ హెచ్చరిక



కాశీబుగ్గ, నవంబర్ 23 (సత్యదీపిక ఉదయం బ్యూరో శంకర్): రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసు శాఖ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా పలాస మండలం గరుడఖండి గ్రామంలో ఆదివారం పోలీసుల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కాశీబుగ్గ సీఐ మల్లా అప్పారావు నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీఎస్పీ జి.వి. రమణ ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తులకు ఎన్నికల నిబంధనలు, శాంతిభద్రతల పరిరక్షణపై దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం, బెదిరింపులకు పాల్పడటం, ఎన్నికల సమయంలో గొడవలు సృష్టించడం వంటి చర్యలకు ఎవరూ పాల్పడరాదని స్పష్టం చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనదని, ఎలాంటి ఒత్తిళ్లు, భయాందోళనలకు లోనుకాకుండా ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. గ్రామాల్లో ఎన్నికల సందర్భంగా పరస్పర విభేదాలకు తావివ్వకుండా సోదరభావంతో మెలగాలని సూచించారు. సీఐ మల్లా అప్పారావు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో పోలీసు శాఖకు గ్రామస్తులు పూర్తి సహకారం అందించాలని కోరారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసుల నిఘా కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల సమయంలో సమస్యలు సృష్టించే వ్యక్తులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, స్థానికులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

భట్నవిల్లిలో ప్రచారజోరు.. దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థి గోపి



అమలాపురం, నవంబర్ 23 (సత్య దీపిక ఉదయం విలేకరి) : గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో బట్నవిల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి యిర్రి సత్య గోపాలకృష్ణ (గోపి) ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. గ్రామంలోని వివిధ వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ ఓటర్ల మద్దతు కూడగడుతున్నారు. 2, 3, 4, 5, 6, 7 వార్డుల్లో ఆయా వార్డు అభ్యర్థులతో కలిసి ప్రచారం నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా తనకు కేటా యించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. తాను సర్పంచ్‌గా ఎన్నికైతే గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తానని, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పారిశుధ్య నిర్వహణతో పాటు మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. గ్రామ ప్రజల ఆశీస్సులు, ఆదరణతో సర్పంచ్‌గా ఎన్నికై నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి అంకితభావంతో సేవలందించడమే తన లక్ష్యమని గోపి పేర్కొంటున్నారు. దీంతో బట్నవిల్లిలో ఆయన ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ కార్యక్రమంలో తొత్తరముడి మహేశ్వర రావు, దునబోయిన రవికుమార్, నక్కా శ్రీనివాస్ రావు, జాన్ పుష్ప రాజ్ కుమార్, కడలి రాం కుమార్, తిరుకోటి సుజాత, గరిమెల్ల సత్యం, సరిపెల్ల రామకృష్ణ, తిరుకోటి సతీష్, కన్నీపాముల శ్రీరామ మూర్తి, తొత్తరముడి పెద్దశ్రీను, పాటి రవి తదితరులు పాల్గొన్నారు.

కామనగరువులో హోరాహోరీ పోరు.. ప్రచారంలో దూసుకుపోతున్న అనిశెట్టి శ్రీనివాస్!

పితాని వారి పాలెం, బ్యాంక్ కాలనీలో విస్తృత ప్రచారం.. పార్టీలకు అతీతంగా మద్దతు



అమలాపురం, నవంబర్ 23 (సత్య దీపిక ఉదయం విలేకరి) : కామనగరువు గ్రామ పంచాయతీ ఎన్నికల పోరు రోజు రోజుకూ ఆసక్తికరంగా మారుతోంది. సర్పంచ్ అభ్యర్థి అనిశెట్టి శ్రీనివాస్ ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచుతూ ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇస్తున్నారు. సోమవారం గ్రామంలోని పితాని వారి పాలెం, బ్యాంక్ కాలనీలో ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రచారంలో పాల్గొన్న మాజీ సర్పంచ్ అరుణకుమారి భర్త నక్కా చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గతంలో తన భార్య సర్పంచ్‌గా ఉన్న సమయంలో గ్రామ అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చామని, అదే తరహాలో అనిశెట్టి శ్రీనివాస్ కూడా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. గ్రామ ప్రజలు శ్రీనివాస్‌కు అండగా నిలిచి, ఆయనకు కేటాయించిన మంచం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కామనగరువులో ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతున్న నేపథ్యంలో అనిశెట్టి శ్రీనివాస్ ప్రచార వ్యూహంతో ముందుకు సాగుతున్నారు. పార్టీలకు అతీతంగా స్థానికుల మద్దతు కూడగట్టుకుంటూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాలనీల వారీగా సాగుతున్న ప్రచారం, స్థానికుల స్పందనతో కామనగరువు సర్పంచ్ ఎన్నికల పోరు మరింత ఉత్కంఠగా మారింది. గెలుపే లక్ష్యంగా శ్రీనివాస్ ప్రచార జోరు కొనసాగుతుండటంతో కామనగరువు ఎన్నికల ఫలితంపై గ్రామంలో ఆసక్తి నెలకొంది.

దేవగుప్తం అభివృద్ధే లక్ష్యం.. కత్తెర గుర్తుకు ఓటేయండి!

సర్పంచ్ అభ్యర్థి కుడుపూడి సత్యవతి



అమలాపురం, నవంబర్ 23 (సత్య దీపిక ఉదయం విలేకరి) : అమలాపురం (ఉదయ నేత్రం) నవంబర్ 23: అల్లవరం మండలం దేవగుప్తం గ్రామ సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుడుపూడి సత్యవతి గ్రామ ప్రజలను ఓటు అభ్యర్థించారు. కత్తెర గుర్తుపై ఓటు వేసి తనను గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆమె తెలిపారు.

ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు ఆమె ఏడు ప్రధాన హామీలను ప్రకటించారు. ప్రతి కుటుంబానికి స్వచ్ఛమైన తాగునీరు అందించడం, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను మెరుగుపరచడం. గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు కృషి చేయడం. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గ్రంథాలయం ఏర్పాటు చేయడం. యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి స్వయం ఉపాధికి అవసరమైన రుణాలు పొందేలా కృషి చేయడం. పంట నీటి కాలువలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవడం. యువతకు ఉద్యోగ నైపుణ్యాల్లో శిక్షణ ఇప్పించి ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించడం. అర్హులైన కుటుంబాలకు లేబర్ ఇన్సూరెన్స్ కార్డులు అందేలా కృషి చేయడం. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన, యువతకు ఉపాధి, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని సత్యవతి పేర్కొన్నారు. గ్రామ ప్రజలు తనకు ఒక అవకాశం ఇచ్చి కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

అమలాపురం మున్సిపల్ 18వ చైర్మన్‌గా నల్లా శ్రీధర్ ప్రమాణ స్వీకారం



అమలాపురం, నవంబర్ 23 (సత్య దీపిక ఉదయం విలేకరి) : అమలాపురం మున్సిపాలిటీ 18వ చైర్మన్‌గా నల్లా శ్రీధర్ సోమవారం ఉదయం 10:30 గంటలకు ప్రమాణ స్వీకారం చేశారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారుల సమక్షంలో ఆయన చైర్మన్‌గా ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన నల్లా శ్రీధర్‌కు కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు.



మున్సిపల్ చైర్మన్ నల్లా శ్రీధర్ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొని నూతన వైస్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అమలాపురం పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ బిసిసెల్ అధికారప్రతినిధి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు వాసంశెట్టి జగదీశ్వరరావు మున్సిపల్ చైర్మన్ నల్లా శ్రీధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ వాసంశెట్టి వెంకటరమణ (చినబాబు)లను దుశ్శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

అమలాపురం మున్సిపల్ వైస్ చైర్మన్‌గా వాసంశెట్టి వెంకటరమణారావు ఏకగ్రీవ ఎన్నిక !



అమలాపురం మున్సిపాలిటీ వైస్ చైర్మన్‌గా వాసంశెట్టి వెంకట రమణారావు (చినబాబు) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం మున్సిపల్ కార్యాల యంలో నిర్వహించిన వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియలో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వైస్ చైర్మన్ వాసంశెట్టి వెంకటరమణారావుతో







జాతీయ తెలుగు దినపత్రిక

APTEL/26/A4267

సత్య దీపిక

ఉదయం

www.satyadeepikaudayam.com

తెలంగాణ ప్రజల గొంతుక ..నిజాలు వెలుగుల్లోకి

పోలీస్ స్టేషన్ల తనిఖీ..

అధికారులకు డీఐజీ దిశానిర్దేశం

వరంగల్ బ్యూరో , సత్యదీపిక ఉదయం

వార్షిక తనిఖీల్లో భాగంగా కాళేశ్వరం జోన్ డీఐజీ అంబర్ కిశోర్ ఝా సోమవారం ములుగు జిల్లాలోని నార్లాపూర్ పోలీస్ స్టేషన్‌తో పాటు ములుగు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయాన్ని సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ములుగు జిల్లా



ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఇతర పోలీస్ అధికారులతో కలిసి డీఐజీకి ఘన స్వాగతం పలికారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్, సర్కిల్ కార్యాలయాల పరిశుభ్రత,రికార్డుల నిర్వహణ, మాల్ఖానా, ఆయుధాగారం, వివిధ విభాగాల పనితీరు,సిబ్బంది టర్న్‌అవుట్, క్రమశిక్షణ, యూనిఫాం నిర్వహణ తదితర అంశాలను డీఐజీ క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ అధికారులు, సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి వారి విధి నిర్వహణ,పనితీరు, సంక్షేమానికి సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల పనితీరును పరిశీలించారు. సీసీటీవీ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు ప్రజల భద్రతను మరింత బలోపేతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన, జవాబుదారీతనంతో కూడిన పోలీస్ సేవలు అందించడం ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, విజిబుల్ పోలీసింగ్, నిఘా పెట్రోలింగ్, కమ్యూనిటీ పోలీసింగ్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగించాలని, ముఖ్యంగా CCTNS 2.0,e-Sakshya, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ దర్యాప్తు, సోషల్ మీడియా (మిగితా...8లో)

80 వేల చదరపు మీటర్లలో

మెగా ఎక్స్‌పో..

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026

- రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి, అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణకు వేదికగా సమ్మిట్ నిర్వహణ

- ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ,సత్యదీపిక ఉదయం

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 దాదాపు 80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో అతిపెద్ద బహుళ రంగాల ఎక్స్‌పోగా నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలిపారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు నిర్వహించే ఈ సమ్మిట్ కోసం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు.

భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ (YISU) ప్రాంగణంలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పురోగతిని ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమ్మిట్ వేదిక, వివిధ హాళ్లు, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, స్టార్టప్ పెవిలియన్, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పో, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రదర్శన, తెలంగాణ పెవిలియన్, ఎడ్యుకేషన్



ఎక్స్‌పో, క్లైమేట్ కాంక్లేవ్‌ల నిర్వహణపై అధికారులకు సోమవారం పలు సూచనలు చేశారు. ఈ సమ్మిట్ కోసం వివిధ రంగాల నుంచి దాదాపు వెయ్యికి పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొననున్న నేపథ్యంలో వారికి ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతినిధులు సులభంగా ప్రవేశించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీని వాడాలని సూచించారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఆధునిక సాంకేతికత,ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యమిస్తూ సమ్మిట్ నిర్వహిస్తున్నందున, ఆహ్వానాలు పంపే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతినిధులతో అత్యంత మర్యాదగా వ్యవహరించేలా విధుల్లో ఉన్న అధికారులకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. తెలంగాణ చరిత్ర,సంస్కృతి,కాకతీయుల శిల్పకళ,సమ్మక్క సారలమ్మ ఆలయంలో ఉన్న తోరణాల నమూనాలు,సోమశిల ఆలయం, నిర్మల్ పెయింటింగ్స్, రాష్ట్రానికి చెందిన భౌగోళిక సూచీ (GI) గుర్తింపు ఉన్న ఉత్పత్తులు, చేనేత, రాష్ట్ర అభివృద్ధి, గాంధీ సరోవర్ ప్రాజెక్టు తదితర భవిష్యత్ ప్రణాళికలను ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముఖ్యమైన ప్రతినిధులకు ఆహ్వానాలు పంపే బాధ్యతను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , శ్రీధర్ బాబులకు అప్పగించాలని ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్‌కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని సూచించారు. రక్షా ఎక్స్‌పోలో భాగంగా డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం (Armed Forces Flag Day) ను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఎయిర్ షోతో పాటు ఇతర కార్యక్రమాలను వీక్షించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు అవకాశం కల్పించాలని సూచించారు. క్లైమేట్ కాంక్లేవ్‌లో భాగంగా సద్గురు జగ్గీ వాసుదేవ్, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు, వివిధ ప్రపంచ స్థాయి నిపుణులు ప్రసంగించనున్నారు. స్థానికంగా ఉన్న ఇక్రిశాట్ వంటి సంస్థల నుంచి శాస్త్రవేత్తలు, స్టార్టప్‌లు, స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వాములను చేయాలని నిర్ణయించారు. గ్రీన్ ఎకానమీకి సంబంధించిన పెట్టుబడులపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లో భాగంగా యూకే పెవిలియన్, యూరోపియన్ పెవిలియన్‌లతో పాటు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల ప్రదర్శనలతో పాటు, ఐఎస్‌బీ, ఐఐటీ హైదరాబాద్, నల్సార్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సహా తెలంగాణలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల ప్రతినిధులు అంతర్జాతీయ అతిథులతో చర్చలకు వీలుగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. డిసెంబర్ 7న అంతర్జాతీయ విద్యావేత్తలు, నిపుణులతో "Schools of the Future" అనే అంశం,డిసెంబర్ 8న "Reforms for Educational Institutions" అనే అంశంపై ముఖ్యమంత్రి చర్చలో పాల్గొంటారు. ఇండియా జాయ్ 2026 కాంక్లేవ్‌లో భాగంగా దాదాపు 150 యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాల కంపెనీలు పాల్గొననున్నాయి. ఇందులో అడోబ్, సోనీ, ఉబిసాఫ్ట్ వంటి ప్రముఖ సంస్థలు ప్రదర్శనలు ఇవ్వనున్నాయి. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు , ఎంపీ వేం నరేందర్ రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు , సలహాదారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను గడువులోగా

పూర్తి చేస్తూ ఉండాలి

- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

బి. వెంకటేశ్వర్లు.

నిర్మల్ ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :

ప్రజావాణి దరఖాస్తులను గడువులోగా పూర్తి చేస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు



కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్ కు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వెంకట మాధవరావు, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి

త్వరగా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు పి.చంద్రయ్య, వి.రాములు, జిల్లా రెవెన్యూ అధికారి మోతీరాంలతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. భీమారం మండలం కొత్తగూడెం గ్రామానికి చెందిన గోస్కుల రాజక్క, గోస్కుల ఓదక్క లు తమ కుటుంబానికి వారసత్వంగా వచ్చిన భూమిని తమ కుటుంబ సభ్యులకు తెలియకుండా జరిగిన పట్టాను రద్దుచేసి ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జైపూర్ మండలం బెజ్జాల గ్రామ సర్పంచ్ స్రవంతి గ్రామంలోని పెద్ద చెరువు నాలా పూడ్చి వరి పొలం సాగు చేస్తున్న విషయంపై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ పట్టణానికి చెందిన తిరుపతి మంగ తన ఇంటికి ప్లింత్ ఏరియా సర్టిఫికెట్ మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. బెల్లంపల్లి పట్టణం హనుమాన్ బస్తి కి చెందిన వెంకటేష్ తమ కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. భీమారం మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన బానోత్ రాజేశ్వరి తనకు వారసత్వంగా రావలసిన భూమి వాటా విషయం తేలే వరకు క్రయ, విక్రయాలు జరుపకుండా నిలుపుదల చేయాలని కోరుతూ ధరఖాస్తు సమర్పించారు. మంచిర్యాల పట్టణంలోని 12 వ డివిజన్ కు చెందిన సంగెపు రమ తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. చెన్నూర్ మండలం సుద్దాల గ్రామానికి చెందిన గుర్రాల రమేష్ గౌడ్ తనకు గీత కార్మికుల



పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. కన్నేపల్లి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన దుర్గం రాజలింగు తన రేషన్ కార్డు ఫ్రీజ్ లో ఉందని, ఈ విషయమై తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి పట్టడానికి చెందిన బొలిశెట్టి మల్లయ్య తమకు చెందిన భూమిలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని నిలిపివేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. భీమిని మండలం కేస్లాపూర్ గ్రామ సర్పంచ్ పోతరాజుల సతీష్ గ్రామ పంచాయితీ నూతన భవన నిర్మాణ పనులను పూర్తిచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 63 దరఖాస్తులు అందాయని, ప్రతి దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో బాధితుల గోడు..
పరిష్కారానికి అధికారులకు

ఎస్పీ ఆదేశాలు

ఆసిఫాబాద్,సత్యదీపిక ఉదయం :

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని,వాటికి చట్టపరమైన పరిష్కారం



అందించాలనే ఉద్దేశంతో జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎస్పీకి నేరుగా వివరించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ సావధానంగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాధితుల ఫిర్యాదులపై నిర్లక్ష్యం లేకుండా,నిర్ణీత సమయంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులకు సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతతో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోలీస్ శాఖ అందిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.



ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో

జాప్యం చేయొద్దు

- గడువులోగా ఫిర్యాదులను పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అదిలాబాద్ ప్రతినిధి , సత్యదీపిక ఉదయం :

ప్రజావాణి ద్వారా ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులు, దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, వాటి పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులకు సూచనలు చేశారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య తీవ్రతను బట్టి తక్షణమే స్పందించాలని కలెక్టర్ సూచించారు. మండలాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని నిర్దేశించిన గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి రాకుండా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో పరస్పర సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, భూ సంబంధిత సమస్యలతో పాటు ఇతర అంశాలపై తమ దరఖాస్తులను అదనపు కలెక్టర్లకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్ ఆర్.ఎస్. చిత్రు, డీఆర్ఓ స్రవంతి, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రతా నిబంధనలు కఠినంగా అమలు చేయాలి.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్, జిల్లా రోడ్డు భద్రతా కమిటీ చైర్మన్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ లతో కలిసి రహదారులపై ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, బ్లాక్ స్పాట్ల గుర్తింపు, వాహనాల తనిఖీలు, ప్రమాద బాధితులకు తక్షణ సహాయం తదితర అంశాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై వాహనాలు నిలిపే విషయంలో కఠిన నిబంధనలు అమలు చేయాలని, వాహనాలు బ్రేక్‌డౌన్ అయినా, డ్రైవర్లు విశ్రాంతి తీసుకోవాలన్నా జాతీయ రహదారులపై ఎక్కడపడితే అక్కడ నిలపకుండా నిర్దేశించిన ట్రక్ లే-బే ప్రాంతాలలో మాత్రమే నిలపాలని సూచించారు. ఈ విషయంలో జాతీయ రహదారుల అధికారులు, ఆర్ & బి అధికారులు, పోలీసు శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు జిల్లా రహదారి భద్రతా టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని, ఈ కమిటీలో రాజస్వ మండల అధికారి, ఎ.సి.పి., డి.టి.ఓ. ద్వారా నామినేట్ చేయబడిన ఎంవిఐ, ఆర్ & బి డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎన్‌హెచ్ఎఐ డిప్యూటీ మేనేజర్, సంబంధిత రహదారుల అధికారులు, హైదరాబాద్-కరీంనగర్-రామగుండం రహదారి, ఎన్‌హెచ్-363, ఎన్‌హెచ్-63, ఎస్‌హెచ్-24 ప్రతినిధులు సభ్యులుగా ఉండాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి టాస్క్‌ఫోర్స్ సమావేశం నిర్వహించాలని తెలిపారు. జాతీయ రహదారి-63ను ఉత్తర గోదావరి ప్రాంతం వైపు విస్తరించడంతో పాటు రాబోయే పుష్కరాల సమయంలో పెరిగే వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకొని వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందారం వంతెన నుంచి గోదావరి వంతెన వరకు వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, ఈ ప్రాంతంలో లైటింగ్ సదుపాయాల లేమి కారణంగా భవిష్యత్తులో ప్రమాదాలు జరిగితే సంబంధిత హెచ్‌కెఆర్ అధికారులపై ఎఫ్ఐఆర్ నమోదు చేసే పరిస్థితి వస్తుందని తెలిపారు. కలెక్టరేట్ సముదాయం సమీపంలోని జాతీయ రహదారి-63పై వెంటనే స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, శ్రీరాంపూర్ సింగరేణి జి.ఎం. కార్యాలయం వద్ద వీధి దీపాలు, రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండం రహదారి, ఎన్‌హెచ్-363, ఎన్‌హెచ్-63, ఎస్‌హెచ్-24 లపై భారీ, వాణిజ్య వాహనాలు క్యారేజ్‌వే / పేవ్డ్ షోల్డర్లపై నిలిపి పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అడ్వాన్స్‌డ్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా రియల్ టైమ్ అలర్టులు, జి.పి.ఎస్. టైమ్‌స్టాంప్ ఫోటోగ్రాఫిక్ ఆధారాలతో పర్యవేక్షించాలని తెలిపారు. జాతీయ రహదారులపై ప్రతి 50 కిలోమీటర్లకు ఒక హైవే పెట్రోలింగ్ వాహనాన్ని 24 గంటల పాటు అందుబాటులో ఉంచాలని, వాటికి స్పీడ్ గన్స్, నిఘా కెమెరాలు, పోలీసు శాఖతో అనుసంధానమైన పర్యవేక్షణ వ్యవస్థ ఏర్పాటు చేయాలని సూచించారు. పోలీసు, ఆర్.డి.ఓ., రహదారుల శాఖల సమన్వయంతో కెమెరాలు, ట్రాకింగ్ పరికరాలు, స్పీడ్ గన్స్ కలిగిన పెట్రోలింగ్ వాహనాలను 30 రోజులలోగా అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. హైదరాబాద్-కరీంనగర్-రామగుండం రహదారి, ఎన్‌హెచ్-363, ఎన్‌హెచ్-63, ఎస్‌హెచ్-24 అక్రమ ఆక్రమణలు, కొత్తగా నిర్మించిన / నిర్వహిస్తున్న దాబాలు, తినుబండారాల కేంద్రాలను గుర్తించి వెంటనే తొలగించాలని తెలిపారు. జాతీయ రహదారులపై బిఎల్ఎస్ అంబులెన్సులు, రికవరీ క్రేన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అన్ని జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రతి 75 కిలోమీటర్లకు ఒక ట్రక్ లే-బే ఏర్పాటు చేయాలని, ఇందులో విశ్రాంతి గదులు, ఆహార సదుపాయాలు, సురక్షిత పార్కింగ్, ప్రథమ చికిత్స సదుపాయాలు, 500 మీటర్ల దూరం నుంచే కనిపించే రిఫ్లెక్టివ్ రహదారి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలోని జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరిగే బ్లాక్ స్పాట్లు, కీలక ప్రాంతాలను గుర్తించి హై ఇంటెన్సిటీ ఎల్ఈడి, హైమాస్ లైటింగ్, స్పీడ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ కెమెరాలు, రిఫ్లెక్టివ్ సూచిక బోర్డులు, ట్రాన్స్‌వర్స్ బార్ మార్కింగులు ఏర్పాటు చేయాలని తెలిపారు. పాలసీ ఫ్రేమ్‌వర్క్ ప్రకారం 4 నెలలలోగా ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. హైవే సేఫ్టీ జోన్ల పరిధిలో ఎలాంటి కొత్త లైసెన్సులు, ఎన్ఓసిలు, ట్రేడ్ అనుమతులు మంజూరు చేయడం / పునరుద్ధరించడం చేయకూడదని, ఇప్పటికే మంజూరైన లైసెన్సులను 30 రోజులలోగా సమీక్షించాలని అధికారులకు సూచించారు. రోడ్లపై విచ్చలవిడిగా సంచరించే పశువుల వల్ల ప్రమాదాలు జరగకుండా మున్సిపల్, ట్రాఫిక్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వీధి పశువులను తరలించేందుకు నిపుణులైన యానిమల్ క్యాచర్లను నియమించేందుకు అవసరమైన అంచనాలను సమర్పించాలని తెలిపారు. పాఠశాల బస్సుల డ్రైవర్లకు సెలవు అనంతరం మరుసటి రోజు, ముఖ్యంగా సోమవారాలలో బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించాలని, అన్ని పాఠశాల బస్సులకు డి.టి.ఓ. ద్వారా ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించి, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వాహనాలనే నడిపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. బెల్లంపల్లి కాల్ టెక్స్, కన్నాల ఫ్లైఓవర్ల వద్ద వేగంగా దిగి వచ్చే వాహనాల వల్ల ప్రమాదాలు జరగకుండా స్పీడ్ బ్రేకర్లు, రోడ్డు మార్కింగులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మధుర జంక్షన్ వద్ద ప్రస్తుతం ఉన్న టీ జంక్షన్ స్థానంలో వై జంక్షన్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.





శ్రీరాంపూర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సూచన మేరకు ఎన్‌హెచ్-63, ఎన్‌హెచ్-363 ట్రంపెట్ ఇంటర్‌చేంజ్ వద్ద అకస్మాత్తుగా వచ్చే మలుపుల గురించి వాహనదారులకు ముందస్తుగా తెలిసేలా తగిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. లక్షెట్టిపేట బస్టాండ్‌కు వెళ్లే అప్రోచ్ రోడ్లపై స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయాలని, చింతపల్లి వద్ద బతుకమ్మవాగు ప్రాంతంలో రహదారికి ఇరువైపులా సరైన షోల్డర్లు నిర్మించాలని సూచించారు. మంచిర్యాల పట్టణ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారిని గుర్తించేందుకు ట్రాఫిక్ అధికారులు స్పీడ్ గన్స్, బ్రీత్ అనలైజర్లతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. మంచిర్యాల పట్టణ పరిధిలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న ట్రాఫిక్ సిగ్నళ్ల వద్ద అవసరమైన రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. జైపూర్ మండల పరిధిలో కొత్తగా నిర్మించిన జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేసి డ్రైవర్ల వద్ద చెల్లుబాటు అయ్యే బీమా, వాహన పత్రాలను పరిశీలించాలని తెలిపారు. అధిక బరువుతో వాహనాలు నడిపే వారిపై జరిమానాలు విధించాలని, లైసెన్సుల సస్పెన్షన్/రద్దుకు సంబంధించిన కేసులను డి.టి.ఓ. ద్వారా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ చర్యల వివరాలను జిల్లా పౌర సరఫరాల అధికారికి పంపించి పత్రికలు, మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై కఠిన చర్యలు తీసుకొని, పట్టుబడిన వారి వివరాలు, లైసెన్స్ రద్దు చర్యల కోసం డి.టి.ఓ.కు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు డి.పి.ఆర్.ఓ.కు పంపించాలని పోలీసు, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. అతివేగం, హెల్మెట్ ధరించకపోవడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించడం తదితర ట్రాఫిక్ ఉల్లంఘనలపై కఠినంగా వ్యవహరించి జరిమానాలు విధించాలని ట్రాఫిక్ అధికారులకు సూచించారు. భవన యజమానులు తమ భవనాలలోని సెల్లార్లను అద్దెకు ఇవ్వకూడదని, సెల్లార్లను కేవలం వాహనాల పార్కింగ్ కోసం మాత్రమే వినియోగించేలా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోడ్లపై కూరగాయలు విక్రయించడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయంగా కూరగాయల మార్కెట్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని వెంటనే గుర్తించాలని సూచించారు. జాతీయ రహదారులకు వెళ్లే అప్రోచ్ రోడ్లపై అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని ఆర్ & బి, పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, అన్ని శాఖల అధికారులు తమకు కేటాయించిన పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి అమలు నివేదికలు సమర్పించాలని, ప్రజలలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పిస్తూ ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం జిల్లా స్థాయి నార్కో కో-ఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణాను పూర్తిస్థాయిలో అరికట్టి మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని తెలిపారు. యువత, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండేలా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణాలలో పోస్టర్లు, ర్యాలీలు, అవగాహన సదస్సుల ద్వారా మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను వివరించాలని, తల్లిదండ్రులు తమ పిల్లల ప్రవర్తనపై దృష్టి సారిస్తూ మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, విక్రయాలు, సాగును అరికట్టేందుకు పోలీసు, ఎక్సైజ్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని, అనుమానితుల కార్యకలాపాలపై నిఘా పెంచి, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.



డి.సి.పి. మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 8 కిలోల 300 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని, 152 మందిని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. గంజాయి మొక్కల సాగుకు సంబంధించి 20 లైవ్ ప్లాంట్ కేసులు నమోదు కాగా, 156 మంది అనుమానితుల జాబితాను సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. మాదకద్రవ్యాలకు అలవాటు పడిన వారికి అవసరమైన కౌన్సెలింగ్, వైద్య చికిత్స, పునరావాస సేవలు అందించాలని, యువత భవిష్యత్తును కాపాడేందుకు అన్ని శాఖలు సమష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, మంచిర్యాల జిల్లా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కార్యక్రమ సంబంధిత కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సభ్య కార్యదర్శి, ఆర్ & బి, జాతీయ రహదారుల శాఖ, పోలీసు, ట్రాఫిక్, రవాణా, రెవెన్యూ, మున్సిపల్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య, విద్య, సంక్షేమ శాఖల అధికారులు, వైద్యాధికారులు డా. సునీల్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్కా వెంకటేశ్వర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ల తనిఖీ..

అధికారులకు డీఐజీ దిశానిర్దేశం

మొదటి పేజీ తరువాయి...

మానిటరింగ్ వంటి అంశాల్లో ప్రతి పోలీస్ అధికారి,సిబ్బంది తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులను సకాలంలో పరిష్కరించడంతో పాటు,నేరస్తుల కంటే ఒక అడుగు ముందుండే విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించాలని



ఆదేశించారు.అదేవిధంగా డ్రగ్స్, గంజాయి,సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియంత్రణ, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లపై నిరంతర నిఘా కొనసాగించాలని సూచించారు.మహిళలు, చిన్నారులు,వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని,ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా పోలీస్ సేవలు అందించాలని ఆదేశించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా నార్లాపూర్ పోలీస్ స్టేషన్,ములుగు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ ఆవరణలో డీఐజీ అంబర్ కిశోర్ ఝా మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం ఎస్పీ మనన్ భట్, ,ములుగు డీఎస్పీ రవీందర్, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్,వస్రా సీఐ దయాకర్, నార్లాపూర్ ఎస్ఐ కమలాకర్,ములుగు సీఐ సురేష్‌తో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



హత్య జరిగిన 12 గంటల్లోపే కేసును ఛేదించిన గోదావరిఖని 1 టౌన్ పోలీసులు

- వేగవంతమైన దర్యాప్తుతో నిందితుల అరెస్ట్ - రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం - పాత కక్షలు, వ్యక్తిగత విభేదాలే హత్యకు కారణం - పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

గోదావరిఖని,సత్యదీపిక ఉదయం :

పెద్దపల్లి జిల్లా గోదావరిఖని పవర్‌హౌస్ కాలనీలోని శివాలయం సమీపంలో 23-11-2026 తెల్లవారుజామున జరిగిన హత్య కేసును గోదావరిఖని 1 టౌన్ పోలీసులు అత్యంత వేగంగా దర్యాప్తు చేసి,హత్య జరిగిన 12 గంటల్లోపే నిందితులను అరెస్ట్ చేశారు.పాత కక్షలు, వ్యక్తిగత విభేదాలే ఈ హత్యకు ప్రధాన కారణమని పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి తెలిపారు.హత్యకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే గోదావరిఖని 1 టౌన్ ఇన్‌చార్జ్ ఇన్స్పెక్టర్ లింగమూర్తి,పోలీసు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. మృతదేహాన్ని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ఆధారాలను సేకరించారు.రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఆదేశాల మేరకు, పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి సూచనలతో, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ పర్యవేక్షణలో గోదావరిఖని 1 టౌన్ ఇన్‌చార్జ్ ఇన్స్పెక్టర్ లింగమూర్తి ఆధ్వర్యంలో ఎస్సైలు మనోహర్, రాజశేఖర్‌లతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు.పోలీసులు చేపట్టిన వేగవంతమైన దర్యాప్తులో భాగంగా నమ్మదగిన సమాచారం సేకరించి, నిందితులు పారిపోతున్న మార్గాలను గుర్తించారు. అనంతరం 5 ఇంక్లైన్ చౌరస్తా సమీపంలో నేరానికి ఉపయోగించిన ఆటోలో వెళ్తున్న నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విచారణ అనంతరం నిందితులను గౌరవ న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు డీసీపీ తెలిపారు.

వివరాలు ఇలా ఉన్నాయి..

మృతుడు అట్ల రాజశేఖర్ తండ్రి అట్ల మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు డీసీపీ తెలిపారు. ఫిర్యాదు ప్రకారం, అట్ల రాజశేఖర్ 22నవంబర్ 2026 రాత్రి ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. 23నవంబర్ 2026 తెల్లవారుజామున అతను హత్యకు గురైనట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందింది.పాత కక్షలు,వ్యక్తిగత విభేదాలను మనసులో పెట్టుకుని ఎన్నం ప్రసాద్,ఎడ్లపల్లి శ్రావణ్ కుమార్,అయిలీ



దేవేందర్,బోరె మల్లేష్‌లు తన కుమారుడిని హత్య చేసేందుకు కుట్ర పన్ని,కత్తులతో దాడి చేసి హత్య చేశారని మృతుడి తండ్రి ఫిర్యాదు చేశారు.ఈ ఫిర్యాదు మేరకు గోదావరిఖని 1 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

హత్యకు దారితీసిన నేపథ్యం

ప్రధాన నిందితుడు ఎన్నం ప్రసాద్ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో అట్ల రాజశేఖర్‌తో అతనికి సన్నిహిత సంబంధాలు ఉండేవి.అయితే గత ఆరు నెలలుగా ఇద్దరి మధ్య వ్యక్తిగత విభేదాలు ఏర్పడ్డాయి.ఫోన్‌లో జరిగిన వాగ్వాదాలు, పరస్పర దూషణలు, కుటుంబ సభ్యులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం వంటి కారణాలతో ప్రసాద్ రాజశేఖర్‌పై తీవ్ర కక్ష పెంచుకున్నాడు.ఈ క్రమంలో రాజశేఖర్‌ను హత్య చేయాలని ప్రసాద్ నిర్ణయించుకుని, తన స్నేహితులైన ఎడ్లపల్లి శ్రావణ్ కుమార్, అయిలీ దేవేందర్, బోరె మల్లేష్‌లకు విషయం తెలిపాడు.వారితో కలిసి హత్యకు పథకం రచించాడు.పథకం ప్రకారం ప్రసాద్ ముందుగానే ఒక పెద్ద కత్తిని కొనుగోలు చేసి తన ఆటోలో ఉంచుకున్నాడు. మరో నిందితుడు అయిలీ దేవేందర్ కూడా ఒక చిన్న కత్తిని వెంట తెచ్చుకున్నాడు.22నవంబర్2026 సాయంత్రం రాజశేఖర్‌తో ఫోన్‌లో వాగ్వాదం జరిగిన అనంతరం నలుగురు నిందితులు ప్రసాద్‌కు చెందిన ఆటోలో బృందావన్ గార్డెన్స్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం పవర్‌హౌస్ కాలనీలోని బాలయ్య కిరాణా దుకాణం ఎదురుగా ఉన్న రోడ్డుపై రాజశేఖర్ కోసం మాటువేశారు. 23నవంబర్2026 తెల్లవారు జామున సుమారు 1:10 గంటల సమయంలో రాజశేఖర్ తన ద్విచక్ర వాహనంపై మరో వ్యక్తితో కలిసి ఇంటికి వెళ్తుండగా నిందితులు అతడిని అడ్డగించారు. అనంతరం నిందితులు కత్తులతో మూకుమ్మడిగా దాడి చేయడంతో రాజశేఖర్ తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు.

హత్య అనంతరం నిందితుల పరారీ ప్రయత్నం

హత్య అనంతరం నిందితులు రక్తపు మరకలు ఉన్న దుస్తులను తొలగించి కాల్చివేశారు. అనంతరం ఆ దుస్తుల బూడిదను గోదావరిలో పడవేసి, పోలీసులకు చిక్కకుండా అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించారు.అయితే పోలీసులు సేకరించిన విశ్వసనీయ సమాచారం ఆధారంగా నిందితుల కదలికలను గుర్తించి, వారు కాల్వ శ్రీరాంపూర్ వైపు వెళ్తున్న సమయంలో వారిని అదుపులోకి తీసుకున్నారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు

నేరానికి ఉపయోగించిన పసుపు రంగు ఆటో నంబర్:TG-22-T2866, హత్యకు ఉపయోగించిన పెద్ద కత్తి,హత్యకు ఉపయోగించిన చిన్న కత్తి,నిందితుల వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు., రక్తపు మరకలు ఉన్న టీ షర్టు.

రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు

ఈ సందర్భంగా డీసీపీ బి.రామ్ రెడ్డి మాట్లాడుతూ, రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై పోలీస్ శాఖ నిరంతరం నిఘా ఉంచుతుందని తెలిపారు.ప్రజల ప్రశాంతమైన జీవనానికి భంగం కలిగించే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు.చట్టాన్ని ఉల్లంఘిస్తూ ప్రజా భద్రతకు ముప్పు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, వారి అక్రమ కార్యకలాపాలను ఉక్కుపాదంతో అణచివేస్తామని హెచ్చరించారు.నేరస్తులు ఎంతటి ప్రణాళికతో నేరానికి పాల్పడినా చట్టం నుంచి తప్పించుకోలేరని, ముఖ్యంగా హత్య వంటి తీవ్రమైన నేరాల పట్ల పోలీస్ శాఖ అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు.నేరానికి పాల్పడిన ప్రతి ఒక్కరిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.ప్రజలు వ్యక్తిగత కక్షలు,కుటుంబ లేదా ఇతర వివాదాలను హింసాత్మకంగా పరిష్కరించుకోకుండా, చట్టపరమైన మార్గాలను అనుసరించాలని డీసీపీ సూచించారు. ఏవైనా వివాదాలు ఉంటే పోలీసులను ఆశ్రయించి సమస్యలను చట్టపరంగా పరిష్కరించుకోవాలని కోరారు.హత్య జరిగిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని, ఆధారాలను సేకరించి, వేగవంతమైన దర్యాప్తుతో నిందితులను తక్కువ సమయంలోనే పట్టుకున్న గోదావరిఖని 1 టౌన్ పోలీసు బృందాన్ని డీసీపీ బి. రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్ అభినందించారు.నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన సీఐ లింగమూర్తి,ఎస్సైలు మనోహర్, రాజశేఖర్, హెడ్ కానిస్టేబుల్ సదయ్య, కానిస్టేబుళ్లు బి. ప్రకాష్, ఐ. రమేష్, మధుకర్, మధుసూదన్‌లను ప్రత్యేకంగా అభినందించారు.

ఆదిలాబాద్ అడవి అందాలు.. సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటేలా వీడియో గీతం

- 'తల్లి నా ఆదిలాబాద్.. అడవి తల్లి జిల్లా' పాటను ఆవిష్కరించిన కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్ ,సత్యదీపిక ఉదయం :

ఆదిలాబాద్ జిల్లా ప్రకృతి అందాలు, అటవీ సంపద, ఆధ్యాత్మిక క్షేత్రాలు, సంస్కృతి సంప్రదాయాలు, స్థానిక కళాకారుల ప్రతిభను ప్రతిబింబించేలా రూపొందించిన 'తల్లి నా ఆదిలాబాద్.. అడవి తల్లి జిల్లా' వీడియో గీతాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆవిష్కరించి, తిలకించారు.జిల్లా కళాకారులు, తెలంగాణ సంస్కృతిక సారథి కళాకారులు సంయుక్తంగా రూపొందించిన ఈ వీడియో గీతం ఆదిలాబాద్ జిల్లా ప్రత్యేకతను, ప్రకృతి రమణీయతను, అటవీ వైభవాన్ని ప్రజలకు పరిచయం చేసేలా ఉందని కలెక్టర్ ప్రశంసించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లా ప్రకృతి సౌందర్యానికి, అపారమైన అటవీ సంపదకు, చారిత్రక, ఆధ్యాత్మిక ప్రదేశాలకు, విభిన్న సంస్కృతి సంప్రదాయాలకు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. జిల్లాలోని సహజ వనరులు, పర్యాటక ప్రదేశాలు, స్థానిక కళలు, సంస్కృతి వైభవాన్ని వీడియో గీతం రూపంలో ప్రజలకు పరిచయం చేయడం అభినందనీయమన్నారు. కళలు, సాహిత్యం, సంగీతం ద్వారా ఒక ప్రాంతం యొక్క చరిత్ర, సంస్కృతి, ప్రత్యేకతలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లవచ్చని పేర్కొన్నారు. స్థానిక కళాకారులు తమలోని సృజనాత్మకతను, ప్రతిభను వెలికితీస్తూ ఆదిలాబాద్ జిల్లా ఖ్యాతిని మరింత ఇనుమడింపజేసే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. జిల్లా ప్రకృతి అందాలు, అడవుల ప్రాధాన్యత, సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు పరిచయం చేసే ఇటువంటి సృజనాత్మక ప్రయత్నాలకు జిల్లా యంత్రాంగం తరఫున అవసరమైన ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు.వీడియో గీతం రూపకల్పనలో భాగస్వాములైన కళాకారులందరినీ కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం జిల్లా కళాకారులు కలెక్టర్ రాజర్షి షాను ఘనంగా సత్కరించగా, కలెక్టర్ సైతం కళాకారులను అభినందించి సన్మానించారు.

రాజ్యాంగ దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ , సత్యదీపిక ఉదయం :

ఈ నెల 26న నిర్వహించనున్న 77వ భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకల పోస్టర్‌ను సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాజ్యాంగంలోని ఆశయాలు, ప్రజాస్వామ్య విలువలు, సమానత్వం, సామాజిక



న్యాయం వంటి అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని నిర్వాహకులకు సూచించారు.మాల, మాదిగ, నేతకాని, అనుబంధ కులాల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో ఈ నెల 26న ఉదయం 11 గంటలకు ఆదిలాబాద్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చౌక్ వద్ద వేడుకలు నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్ ఆర్.ఎస్., చిత్రు, జేఏసీ నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులతో, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న విద్యా బోధన, మౌలిక సదుపాయాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజన



పథకం అమలు, భోజనం నాణ్యత మరియు మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు. పాఠశాలలో ఉన్న సమస్యలను త్వరలోనే పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,స్థానిక కార్పొరేటర్ తాళ్ల సంపత్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి .. జిల్లా కలెక్టర్ కె.హరిత

ఆసిఫాబాద్ ప్రతినిధి,సత్యదీపిక ఉదయం :

ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లాలోని తిర్యాని మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసి అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అదనపు గదుల నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి వారి పఠనా సామర్థ్యాన్ని పరీక్షించారు. ఉపాధ్యాయులు సిలబస్ ను త్వరగా పూర్తి చేయాలని, విద్యార్థులకు అర్థమయ్యే విధంగా నాణ్యతతో కూడిన బోధన అందించాలని, విద్యార్థులు 100 శాతం హాజరు అయ్యేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో గల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం శిబిరాన్ని సందర్శించి నిర్వహణ తీరును పరిశీలించారు. అధికారులు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు పలు సూచనలు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా చేయించుకోవాలని, ఆ దిశగా గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టాలని, టామ్ టామ్ నిర్వహించాలని తెలిపారు. అనంతరం కార్యాలయ సమావేశ మందిరంలో లింగాపూర్, తిర్యాని మండలాలలో అమలవుతున్న టి జి ఐ ఎల్ పి కార్యక్రమానికి సంబంధించిన శిక్షకులతో నిర్వహించిన సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ సమ్మిళిత జీవనోపాదుల కల్పనలో భాగంగా పథకం అమలు తీరు, లబ్ధిదారులకు అందుతున్న సహాయంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన నిరుపేదలను గుర్తించి, వారికి అవసరమైన ఆర్థిక చేయు తను అందించాలని, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి నిరుపేద జీవనోపాధి మెరుగుపడేలా క్షేత్రస్థాయిలో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, మండల తహసిల్దార్ శ్రీనివాస్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నగేష్, మండల విద్యాధికారి అంజయ్య, డి పి ఎం యశోద, ఎ పి ఎం లు శ్రీనివాస్, సూర్యకాంత్, వి బి జి రామ్ జి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆత్మవిశ్వాసంతో లక్ష్యాన్ని సాధించాలి - జిల్లా కలెక్టర్ రాజర్షిషా

అదిలాబాద్ ప్రతినిధి, సత్యదీపిక ఉదయం :

అభ్యర్థులు ఎలాంటి ఒత్తిడికి, భయానికి లోనుకాకుండా ఆత్మవిశ్వాసంతో పోటీ పరీక్షలు రాసి ఉన్నత లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో బీసీ, ఎస్సీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించిన 60 రోజుల పోలీస్ ఎస్సై, కానిస్టేబుల్ ఉచిత శిక్షణ ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే ఎస్సై ప్రిలిమ్స్ పరీక్షకు తక్కువ సమయం ఉన్నందున అభ్యర్థులు సమయాన్ని వృథా చేయకుండా నోట్స్‌ను పునశ్చరణ చేసుకోవాలన్నారు. నిరంతరం మాదిరి ప్రశ్నపత్రాలు, గత పరీక్షల పత్రాలను సాధన చేస్తూ ఎక్కడ మార్కులు కోల్పోతున్నారో విశ్లేషించుకుని తప్పులను సరిదిద్దుకోవాలని సూచించారు. స్టడీ సర్కిల్‌లో నిర్వహించిన నమూనా పరీక్షలో దాదాపు అందరూ 60కి పైగా మార్కులు సాధించడం, అత్యధికంగా 120 మార్కులు రావడం అభినందనీయమన్నారు. డిసెంబర్ 20న జరిగే కానిస్టేబుల్ పరీక్షకు సైతం ఇదే పట్టుదలతో సిద్ధం కావాలని సూచించారు. ఈ శిక్షణ ఇక్కడితో ముగిసిపోలేదని, ప్రిలిమ్స్‌లో ఉత్తీర్ణులైన



అభ్యర్థులకు భవిష్యత్తులో దేహదారుఢ్య పరీక్షలు, మెయిన్స్ పరీక్షలకు సైతం జిల్లా యంత్రాంగం తరఫున పూర్తి సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. తాను ఐఐటీ కాన్పూర్‌లో చదివినప్పటికీ, ప్రైవేటు ఉద్యోగాల కంటే సమాజానికి సేవ చేసే సంతృప్తి కోసమే సివిల్ సర్వీసెస్ ఎంచుకున్నానని గుర్తుచేశారు. అభ్యర్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగి స్టడీ సర్కిల్‌కు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం మోడల్ ప్రశ్న పత్రాల సూచికలను కలెక్టర్ అభ్యర్థులకు అందజేశారు. ఈ సందర్భంగా స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు తమ సాధన అనుభవాలను వివరించారు. వారిని కలెక్టర్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి సోనియా, బీసీ, ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్లు ప్రవీణ్, రమేష్, ప్రొఫెసర్ విజయబాబు, విశ్రాంత న్యాయవాది టి.రోషిరెడ్డి, అధ్యాపకులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి భరోసా.. ప్రతి ఇంటికి అండగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం



మంచిర్యాల,సత్యదీపిక ఉదయం :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతి కుటుంబానికి ఒక భరోసా – ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో భాగంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 07వ డివిజన్ ఆర్ కె-8 అంబేద్కర్ గ్రౌండ్ లో 5లక్షల ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించి, అర్హులైన లబ్ధిదారుల నుంచి రూ.5 లక్షల కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించి, ఆన్‌లైన్ నమోదు ప్రక్రియను ప్రారంభించిన మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా రూ.5 లక్షల బీమా రక్షణ కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్



పేద కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే గొప్ప లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తున్నామని,కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో ఆ కుటుంబం కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, అడిషనల్ కమిషనర్ రాజు, మంచిర్యాల జిల్లా ఐఎన్‌టియూసీ జిలా& అధ్యక్షులు పూదరి తిరుపతి, కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, నాయకులు, కార్యకర్తలు, డివిజన్ల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌పై పిచ్చి ప్రేలాపనలు ఆపి.. ఇచ్చిన హామీలు అమలు చేయాలి!

- నకిలీ డెత్ సర్టిఫికెట్ల కుంభకోణంలో అసలు సూత్రధారులను వదిలి చిరుద్యోగులను బలిచేస్తారా?
- జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ తక్షణమే స్పందించాలి.
- ఉన్నతస్థాయి విచారణ జరిపించాలి.
- మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ప్రభుత్వంపై నిప్పులు

బెల్లంపల్లి, నవంబర్ 23, సత్య దీపిక ఉదయం:

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం పణంగా పెట్టి ఉద్యమానికి నాయకత్వం వహించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు, అనుచిత వ్యాఖ్యలు చేయడం ఆయన రాజకీయ అసహనానికి నిదర్శనమని బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని ముఖ్యమంత్రి.. తన వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు కేసీఆర్‌పై విమర్శల దాడికి దిగుతున్నారని మండిపడ్డారు. సోమవారం బెల్లంపల్లి పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ.. సిద్ధిపేట సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రి స్థాయికి తగినవి కావన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడిపై పిచ్చి, వెర్రి వ్యాఖ్యలు చేయడం మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు రాజకీయ విమర్శలకు దిగుతోందని విమర్శించారు.

నకిలీ డెత్ సర్టిఫికెట్ల కుంభకోణంలో అసలు దోషులెక్కడ?

బెల్లంపల్లిలో సంచలనం సృష్టించిన నకిలీ డెత్ సర్టిఫికెట్ల కుంభకోణంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంత పెద్ద వ్యవహారం జరుగుతుంటే అసలు సూత్రధారులను గుర్తించకుండా కింది స్థాయి చిరుద్యోగులను అరెస్టు చేసి జైలుకు పంపడం దారుణమన్నారు. తెర వెనుక ఉండి వ్యవహారాన్ని నడిపించిన పెద్దలను వదిలేసి చిన్న ఉద్యోగులను బలిపశువులను చేయడం వెనుక ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఈ కుంభకోణంలో అధికార పార్టీ నాయకుల ప్రమేయం ఉందనే ఆరోపణలు ఉన్నాయని, వాటిపై కూడా సమగ్ర విచారణ జరగాలని డిమాండ్ చేశారు. పోలీసుల విచారణ నామమాత్రంగా సాగుతోందని, అసలు దోషులను కాపాడే ప్రయత్నాలు జరుగుతున్నాయనే అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయని అన్నారు. జిల్లా కలెక్టర్, అడిషనల్ కలెక్టర్ ఇప్పటికైనా మౌనం వీడి బాధ్యతాయుతంగా స్పందించాలని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఉన్నతస్థాయి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కుంభకోణంలో ఎంతటి వారున్నా వదిలిపెట్టకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

ప్రజా సమస్యలపై సమాధానం చెప్పలేక ప్రతిపక్షంపై ఎదురుదాడా?

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులపై వ్యక్తిగత దూషణలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి సారించాలని హితవు పలికారు. ప్రజా



సమస్యలను పరిష్కరించడంలో విఫలమై రాజకీయ విమర్శలతో కాలం వెళ్లదీస్తే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. నకిలీ డెత్ సర్టిఫికెట్ల కుంభకోణంలో బాధితులకు, అన్యాయానికి గురైన ఉద్యోగులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతామని దుర్గం చిన్నయ్య హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ తుంగల సత్యనారాయణ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్లు తిరుమల వాసు, దొంగల రాజ్ కుమార్, గోగర్ల స్వప్న, రజిత, సర్పంచ్ సింగతి రాజేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు నూనేటి సత్యనారాయణ, అధికార ప్రతినిధి కొమ్మర లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు బొప్ప అర్జయ్య, ఎరుకల సుందర్ రావు, రెవెల్లి విజయ్, వేముల కృష్ణమూర్తి, తొంగల రాజేశం, మాసాడి శ్రీరాములు, రామగోని అశోక్ గౌడ్, గోగర్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బూడిదగడ్డ బస్తీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- అర్హులైన ప్రతి కుటుంబానికి భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

బెల్లంపల్లి, నవంబర్ 23, సత్యదీపిక ఉదయం :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు బూడిదగడ్డ బస్తీలో ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, పేద కుటుంబాల ఆర్థిక భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. కుటుంబ పెద్దకు ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా ఈ పథకం అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వార్డు కౌన్సిలర్ పీక ఎల్లబాయి, సీనియర్ నాయకులు మునిమంద రమేష్, పీక లక్ష్మణ్, బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

